
తెలంగాణ
# తెలుగు-వెలుగు
తెలుగు జాతీయ దినపత్రిక
ప్రతిక్షణం ప్రజల పక్షం









శనివారం నవంబర్ 01 2025 | సంపుటి :03 | సంచిక :121 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,


# చరిత్ర సృష్టిద్దాం రండి

**•పటేల్ భారత్ చరిత్ర సృష్టించారు • జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ**



చరిత్ర రాయడంలో సమయం వృథా చేయకూడదని, దానిని సృష్టించాలని సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ విశ్వసించారని, అందుకే ఆయన దేశాన్ని ఏకం చేశారని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. దానికి తగ్గట్టే భారతదేశాన్ని ఏకంచేసి ఆయన చరిత్ర సృష్టించారని మోడీ కొనియాడారు. గుజరాత్‌లో ఐక్యతా విగ్రహం వద్ద పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు.స్వాతంత్ర్యం తర్వాత 550 సంస్థానాలను ఏకం చేసి అసాధ్యమైన పనిని సుసాధ్యం చేశారు. ఆయనకు ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ దార్శనికత అత్యంత ముఖ్యమైంది. దానిని మేం సమర్థిస్తాం అని అన్నారు. స్వాతంత్ర్య, గణతంత్ర దినోత్సవాల మాదిరిగానే ఏక్తా దివస్‌ను జరుపుకొంటున్నాం. భారతీయులంతా ఐక్యంగా ఉండాల్సిన అవసరం ఉంది. విభజన శక్తులకు దూరంగా ఉండాలి. దేశ సమగ్రతకు నక్సలిజం ముప్పుగా పరిణమించింది. నక్సల్స్ ఏరివేత కోసం ఎన్నో ఆపరేషన్స్ చేశాం. నక్సలిజం మూలాలను సమూలంగా పెకిలిస్తాం. కశ్మీర్ మొత్తాన్ని భారత్‌లో కలపాలని పటేల్ ఆకాంక్షించారు. దానిని నెహ్రూ గౌరవించలేదు. పటేల్, అంబేద్కర్‌ను కాంగ్రెస్ అవమానించింది. ఆయన దూరదృష్టిని మరిచిపోయిందని అన్నారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్లే కశ్మీర్‌లో కొంత భాగాన్ని పాకిస్థాన్ ఆక్రమించింది. దానివల్ల కశ్మీర్, దేశంలో అశాంతి నెలకొంది. ఉగ్రవాదాన్ని దాయాది దేశం పెంచి పోషించింది.

ఇంత జరిగినా ఉగ్రవాదుల ముందు కాంగ్రెస్ తలవంచింది. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచం మొత్తం చూసింది. మన దేశం నిజమైన బలం ఏంటో ఆ ఉగ్రవాదులకు తెలిసింది. దేశ ఐక్యతను బలోపేతం చేసే చర్యలను ప్రోత్సహించాం. ఆయన ఆకాంక్షలను మేం గౌరవించాం. అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటుంటే కొందరికి బాధగా ఉంటుంది. దేశం నుంచి చొరబాటుదారులను తరిమికొట్టాలని ప్రతిజ్ఞ చేద్దాం అని మోదీ పిలుపునిచ్చారు. పటేల్ జయంతి సందర్భంగా ప్రత్యేక నాణెం, స్టాంపు విడుదల చేశామని వెల్లడించారు. పటేల్ జయంతి సందర్భంగా ఏక్తా దివస్‌ను పురస్కరించుకొని ప్రత్యేక పరేడ్ ఏర్పాటుచేశారు. ఇందులో సైనిక దళాల కవాతు ఆకట్టుకుంది.



# చాక్లెట్ ఆశ చూపి చిన్నారిపై అఘాయిత్యం


చౌటుప్పల్ గ్రామీణం: యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. నాలుగేళ్ల చిన్నారిపై మధ్యప్రదేశ్‌కు చెందిన ఇద్దరు యువకులు అత్యాచారానికి పాల్పడ్డారు. చిన్నారికి చాక్లెట్ ఆశ చూపి అఘాయిత్యానికి పాల్పడ్డారు. చిన్నారి కేకలు వేయడంతో తలుపులు పగలగొట్టి స్థానికులు చిన్నారిని కాపాడారు. బాలికను ఆస్పత్రికి తరలించి, నిందితులను పోలీసులకు అప్పగించారు. చిన్నారి పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నట్లు తెలుస్తోంది. నిందితులు మద్యం లేదా గంజాయి సేవించి ఉండొచ్చని, ఆ మత్తులోనే చిన్నారిపై అఘాయిత్యానికి పాల్పడినట్లు సమాచారం. -పేజి 2లో ▶

# ఉక్కు సంకల్పం, అచంచల నాయకత్వం పటేల్ సొంతం

## దేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చిన వ్యక్తి సర్దార్ పటేల్

**పటేల్ స్ఫూర్తికి నివాళులు: ఏకత, పౌర బాధ్యత బోధించిన దార్శనికుడు**

**సుస్థిర జాతి శిల్పి, జాతీయ ఐక్యతకు పునాది వేసిన మహనీయుడు**



అమరావతి: సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాళులర్పించారు. ఈ మేరకు సీఎం 'ఎక్స్'లో పేర్కొన్నారు. భారత రాజ్యాంగంలో పౌరులకు ప్రాథమిక హక్కులు మాత్రమే కాదు, వాటిని కాపాడే బాధ్యత కూడా ప్రతి పౌరుడిదని బోధించిన దార్శనికుడు ఆయనని కొనియాడారు. ఉక్కు సంకల్పంతో దేశాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి, జాతీయ ఐక్యతకు పునాది వేసిన సుస్థిర జాతి శిల్పి అని అన్నారు.దేశ సమగ్రతకు మార్గదర్శకుడైన ఆ మహనీయుని ఆత్మస్ఫూర్తికి నివాళులర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. -పేజి 2లో ▶



# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం



## రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్ సిఎం రేవంత్ , మంత్రులు తదితరుల హాజరు

తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పాల్గొన్నారు. హైదరాబాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలియచేశారు. మధ్యాహ్నం 12.15గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏ శాఖను కేటాయిస్తారు అనే అంశంపై క్లారిటీ లేదు. మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు. రాష్ట్రంలో ఎప్పుడు కేబినెట్ ఏర్పడినా.. ముస్లిం మైనార్టీకి ఒక మంత్రి పదవి ఉండేది. -పేజి 2లో ▶



# మొంథా తుపాను..

**నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి: పవన్**

- నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని అధికారులను ఆదేశించారు.
- కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు.
- తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రూపొందించాలని తెలిపారు.
- పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలని స్పష్టం చేశారు.
- పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితిపైనా ఆరా తీశారు.

2 లో

## ఎపిలో ఎన్టీఆర్ వైద్యసేవలు పునరుద్ధరణ

# తక్షణం 250 కోట్లు విడుదలకు అంగీకారం



**మంత్రి సత్యకుమార్‌తో చర్చలు సఫలం**

ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్‌తో ఏపీ ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఆందోళన విరమించిన యాజమాన్యాలు.. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్టీఆర్ వైద్యసేవల పునరుద్ధరణకు అంగీకారం తెలిపాయి. వెంటనే మరో రూ.250 కోట్ల బకాయిల చెల్లింపునకు ప్రభుత్వం అంగీకరించింది. ప్రైవేటు ఆస్పత్రుల అసోసియేషన్ ప్రతినిధులతో ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ శుక్రవారం సమావేశమయ్యారు. నవంబర్ చివరికల్లా పెండింగ్ బకాయిలు మొత్తం ఒకే విడతలో చెల్లిస్తామని హామీ ఇచ్చారు. బకాయిల చెల్లింపుపై మంత్రి స్పష్టమైన హామీ ఇవ్వడంతో వైద్యసేవల పునరుద్ధరణకు యాజమాన్యాలు అంగీకరించాయి. బకాయిలు చెల్లించాలన్న డిమాండ్‌తో గత 20 రోజులుగా ప్రైవేట్ నెట్‌వర్క్ ఆసుపత్రులు సమ్మె చేస్తున్నాయి. ప్రభుత్వం ప్రాథమికంగా రూ.250 కోట్ల బకాయిలు విడుదల చేసింది. దశల వారీగా మిగిలిన బకాయిలూ చెల్లిస్తామని ప్రకటించింది. -పేజి 2లో ▶



# ఇది కారు, బుల్డోజర్ మధ్య జరిగే ఎన్నిక: కేటీఆర్

- కాంగ్రెస్ మోసం: అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు.
- ఎంఐఎం నేతల చేరిక: తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో పలువురు ఎంఐఎం నేతలు బీఆర్ఎస్‌లో చేరారు.
- హామీలపై ప్రశ్న: ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ఎందుకు అమలు చేయలేదని ప్రజలు అడగాలని సూచించారు.

2 లో

# సలహాదారులుగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావులు

- ఇద్దరికీ క్యాబినేట్ హోదాతో నియామకాలు
- కేబినేట్ మీటింగ్‌కు హాజరయ్యేలా సుదర్శన్‌కు వెసలుబాటు



2 లో

# కొట్టుకుపోయిన మొత్తం ధాన్యం

## ఆదుకోవాలంటున్న రైతాంగం

సైదాపూర్ లో కురిసిన భారీ వాన రైతులకు కన్నీరు మిగిల్చింది. పట్టణంలోని ఎల్లమ్మ గుడి సమీపంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రైతులు వడ్లు పోశారు. -పేజి 2లో ▶

తెలుగు-వెలుగు

శనివారం నవంబర్ 01 2025

# సంపాదకీయం

## బిహార్ బాటలోనే దేశవ్యాప్త సర్




ఆ అస్తవ్యస్తత ఇప్పుడు ఒక పద్ధతిని సంతరించుకున్నది! బిహార్ అనంతరం తొమ్మిది రాష్ట్రాలు, మూడు కేంద్ర పాలిత ప్రాంతాల్లో నవంబర్ 4 నుంచి అమలుపరచనున్న ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్%-% సర్) కార్యక్రమం గురించి నేను ప్రస్తావిస్తున్నాను. ప్రజాస్వామ్య నైతికత అయిన వయోజన ఓటుహక్కును విచక్షణారహితంగా అత్యధిక ప్రజలకు తొలగించేందుకు మొరటు సాధనమైన 'సర్'ను ఇప్పుడు నాజూకు పద్ధతులతో విస్తరించేందుకు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) పూనుకున్నది. అర్హులైన పౌరులకు ఓటుహక్కు తొలగింపు విషయమై నిర్దేశించుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు ఒక పదునైన సాధనంగా దాన్ని మార్చివేసింది.

ఓటర్ జాబితాల ప్రత్యేక సవరణను తొట్ట తొలుత బిహార్‌లో అమలుపరిచిన తీరుతెన్నులు వివాదాస్పదమయ్యాయి. తీవ్ర గందరగోళం చోటుచేసుకున్నది. సవరించిన ఓటర్ జాబితాల్లో నిర్దుష్టత, కచ్చితత్వం మెరుగుపడకపోగా వివిధ కీలక అంశాల్లో నాణ్యత గణనీయంగా క్షీణించింది: వయోజన ఓటర్ల నిష్పత్తి (దీనినే ఓటర్లు%-% ప్రజల నిష్పత్తి అని కూడా అంటారు) బాగా పడిపోయిందిబీ మహిళా, ముస్లిం ఓటర్లు పెద్ద సంఖ్యలో తగ్గిపోయారుబీ ఎన్నికల సమగ్రత, నిష్పాక్షికతను దెబ్బతీసే అక్రమాలు (నకిలీ ఓటర్ల నమోదు, డజన్ల కొద్దీ ఓటర్ల చిరునామా ఒకటే కావడం) మొదలైనవి యథాప్రకారం కొనసాగాయి. మరి ఈసీఐ ఈ లోపాలు, లొసుగులను గుర్తించిందా? అక్టోబర్ 27న 'సర్' రెండో దశను ప్రకటించిన తీరును నిశితంగా గమనిస్తే బిహార్ అనుభవాల నుంచి భారత ఎన్నికల సంఘం సరైన పాఠాలు నేర్చుకోలేదని స్పష్టమవుతున్నది. అసలు తన పరంగా జరిగిన తప్పులు అంగీకరించలేని అశక్తత, సరిదిద్దుకునేందుకు సుముఖత భారత ఎన్నికల సంఘంలో కనిపించలేదు. ఇదొక కఠోర వాస్తవం. మరికొన్ని వాస్తవాలను కూడా మనం తప్పక పరిగణనలోకి తీసుకోవాలి. బిహార్‌లో 'సర్' అమలుకు ప్రభుత్వం వెచ్చించిన నిధులు భారీ పరిమాణంలో ఉండడం, అసెంబ్లీ ఎన్నికలు సమీపించిన తరుణంలో ఓటర్ జాబితాల సవరణ హడావుడిగా చేపట్టడం, తమ ఓటుహక్కును కాపాడుకోవడంలో పేద ఓటర్లకు ఎదురైన కష్ట నష్టాలు, మానసిక వ్యధలు మొదలైన వాటిని గమనిస్తే ఒక విషయం విశదమవుతుంది: ఓటర్ జాబితాల సవరణను ఏ విధంగా చేయకూడదో బిహార్ 'సర్' నిరూపించింది.

భారత ఎన్నికల సంఘం ప్రకటించిన 'సర్' కొత్త వెర్షన్‌లో మార్పులు స్వతస్సిద్ధమైన ఒక కపట పథకాన్ని మరింత సమర్థంగా అమలుపరిచేందుకు ఉద్దేశించినవే. అవి సంక్లిష్టమైనవి మాత్రమే కాదు, స్పష్టంగా కనిపించని అదనపు అంశాలు సైతం వాటిలో ఉన్నాయి. బిహార్‌లో కంటే విశాల భారతదేశంలో మరింత పకడ్బందీగా తాను కోరుకున్న తీరులో 'సర్'ను అమలుపరిచేందుకు ఈసీఐ మెరుగ్గా సన్నద్ధమయిందనడంలో సందేహం లేదు. ఎన్నికల అధికారులకు 'సర్' అమలులో సకాలంలో శిక్షణ నిచ్చింది. నేమ్ మ్యాపింగ్ (ఒక పేరును గుర్తించేందుకు, సంధానం చేసేందుకు మరొక పేరుతో అనుబంధించే ప్రక్రియ)కు ఏర్పాట్లు చేసింది. పోలింగ్ బూత్ స్థాయి ఏజెంట్లు ఎన్యూమరేషన్ ఫామ్‌లు దాఖలు చేసేందుకు అనుమతించింది. దీనివల్ల పోలింగ్ బూత్ స్థాయి అధికారులకు పనిభారం తగ్గుతుంది. తద్వారా సవరణ ప్రక్రియ శీఘ్రగతిన జరిగేందుకు వెసులుబాటు అవుతుంది. బిహార్ 'సర్' అమలులో బహిరంగంగా ప్రకటించకుండా రహస్యంగా చేసిన కొన్ని మార్పులను ఈసీఐ ఇప్పుడు అధికారికమైనవిగా చేసింది. ఓటర్లు ఇప్పుడు తమ ఎన్యూమరేషన్ ఫామ్స్‌తో పాటు ఎలాంటి డాక్యుమెంట్లను సమర్పించనవసరం లేదు. ఈ మినహాయింపును 2002%-%04 నాటి పాత ఓటర్ జాబితాల్లో ఉన్న వారి సంతానానికి, లేదా 'బంధువు'కు కూడా వర్తింపజేసింది. తాత్కాలికంగా దూర ప్రదేశాల్లో ఉన్న వారి తరఫున ఎన్యూమరేషన్ ఫామ్స్ సమర్పించేందుకు సంబంధిత వ్యక్తుల కుటుంబ సభ్యులకు అనుమతినివ్వడం వలస వెళ్లిన వారికి ఉపశమనం కలిగిస్తుంది. కొత్త ఓటర్ల కోసం ఎన్యూమరేషన్ ఫామ్స్ తీసుకువెళ్లేందుకు పోలింగ్ బూత్ స్థాయి అధికారులను అనుమతించడం మంచిదే. అయితే ఇంటింటికీ తిరిగి ఓటర్లను ధ్రువీకరించుకునే దశలో తొలగింపులకు కాకుండా గణనీయమైన స్థాయిలో అదనపు చేర్పులకు తోడ్పడి తీరాలి. దీనివల్ల ఓటర్లకు ప్రయాసలు, ఎన్నికల అధికారులకు పనిభారం తగ్గుతాయి. ఇవన్నీ సానుకూల సంస్కరణలుగా కనిస్తున్నా లోపభూయిష్టమైన పథకాన్ని సమర్థంగా అమలుపరిచేందుకు ఉద్దేశించినవే అనడంలో సందేహం లేదు.

చెప్పవచ్చినదేమిటంటే ఈ సడలింపులు, మెరుగుదలలు ఏవీ 'సర్'లో స్వతస్సిద్ధంగా ఉన్న ప్రాథమిక మినహాయింపు రూపకల్పనను మార్చవు. గతంలో ఎనిమిది పర్యాయాలు అమలుపరిచిన సమగ్ర సవరణ ప్రక్రియను పునరావృతం చేయడమే ప్రస్తుత ప్రత్యేక సమగ్ర సవరణ అని భారత ఎన్నికల సంఘం పదే పదే ఉద్ఘాటిస్తోంది. ఇదొక అబద్ధం. ప్రస్తుత 'సర్' గతంలో జరిగిన ఏ సమగ్ర సవరణ కంటే కూడా భిన్నమైనది. గత సమగ్ర సవరణల మార్గదర్శక సూత్రాలు పూర్తిగా భిన్నమైనవి. ఈసీఐ ఈ సత్యాన్ని కప్పిపుచ్చజాలదు. మరీ ముఖ్యంగా ఓటర్ జాబితాల్లో మళ్లీ స్థానం పొందేందుకు, అంటే ఓటర్‌గా తమను తాము ధ్రువీకరించుకునేందుకు అవసరమైన దరఖాస్తును, డాక్యుమెంట్లను ఓటర్లే స్వయంగా సమర్పించాలి. ఇది మన దేశంలో సార్వత్రిక వయోజన ఓటు హక్కు నిర్మాణ వ్యవస్థ (వయోజన పౌరులు ప్రతి ఒక్కరూ తమ సామాజిక, ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా ఓటు వేయడానికి వీలు కల్పించే చట్టబద్ధమైన, విధానపరమైన చట్రం) ఒక మౌలిక మార్పు. ఇంతకు ముందు ఓటరు నమోదు బాధ్యత పూర్తిగా ప్రభుత్వంపైనే ఉండేది. మరొక కఠిన నిబంధనను కూడా కొత్త 'సర్' సవరించలేదు. సవరణ ప్రక్రియ ప్రారంభమైన నెల రోజుల్లో పూర్తి చేసిన ఎన్యూమరేషన్ ఫామ్‌ను దాఖలు చేయడంలో విఫలమైన ఓటర్లు ఎవరైనా 'నోటీసు, విచారణ, అప్పీల్ లేకుండా' ఓటర్ల జాబితా నుంచి తొలగింపబడతారు. ఈ కఠిన నిబంధన కఠోర శిక్ష (సామూహిక ఓటుహక్కుల తొలగింపు)కు దారితీసే ప్రమాదమున్నది. ఇది సమంజసమేనా? పాశ్చాత్య ప్రజాస్వామ్య దేశాలలో కూడా ఓటరు నమోదు బాధ్యత ప్రభుత్వం నుంచి వ్యక్తిగత ఓటర్లకు బదిలీ అయ్యింది. పర్యవసానంగా నమోదైన ఓటర్ల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. ఈ నిర్మాణాత్మక అవరోధం వల్ల మన దేశంలో సైతం ఓటర్ జాబితాల నుంచి అర్హులైన ఓటర్లు హీనపక్షం 5 నుంచి 10 శాతం మేరకు మినహాయింపునకు లోనయ్యే ప్రమాదమున్నది. ఇలా తొలగింపునకు గురయ్యే ఓటర్లలో మహిళలు పెద్ద సంఖ్యలో ఉంటారు. బిహార్‌లో ఇదే జరిగింది. ఈ విషయమై ఈసీఐ దృష్టి పెట్టిందా? సమాధానం స్పష్టమే.

2002%-%04 నాటి ఓటర్ జాబితాల్లో ఉన్న వారి పౌరసత్వాన్ని నిశితంగా పరీక్షించినట్టు ఈసీఐ పదే పదే చెబుతోంది. ఇది మరొక అబద్ధం. ఓటర్ల పౌరసత్వాన్ని పరీక్షించలేదని నాటి సమగ్ర సవరణల మార్గదర్శక సూత్రాలు స్పష్టం చేస్తున్నాయి. ఇప్పుడు దేశవ్యాప్త సర్‌లో ప్రతి ఒక్కరూ తాము లేదా తమ బంధువులు 2002%-%04 నాటి ఓటర్ జాబితాలలో ఉన్నట్టుగా నిరూపించాలి. అలా నిరూపించని వారికి పౌరసత్వాన్ని ధ్రువీకరించే డాక్యుమెంట్లు చూపాలని నోటీసు జారీ అవుతుంది. గమనార్హమైన విషయమేమిటంటే 2002%-%04 ఓటర్ జాబితాల్లో తమ కుటుంబ సభ్యులలో ఎవరైనా ఒకరు ఎందుకు లేరో సాక్ష్యాధారాలతో నిరూపించాలని కూడా అడుగుతారు. ఇది అసోంలో అమలుపరిచిన జాతీయ పౌరపట్టిక (ఎన్ఆర్‌సీ)లా కనిపించడం లేదూ? సదరు డాక్యుమెంట్లను పరిశీలించి ధ్రువపరిచేందుకు సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్‌లు అనుసరించాల్సిన విధి విధానాలను ఈసీఐ ఇంతవరకూ రూపొందించనే లేదు. ప్రస్తుత దేశ పాలకులకు ఇబ్బందికరంగా ఉన్న సామాజిక సమూహాలకు చెందిన వ్యక్తులను ఓటర్ జాబితాల నుంచి తొలగించేందుకే ఈ నిబంధనలను తెచ్చారనడంలో సందేహం లేదు. ఈ దృష్ట్యా రెండో దశ 'సర్' నేరుగా పౌరసత్వ అర్హతల ధ్రువీకరణ ప్రక్రియ అని భావించవలసివస్తోంది. మన ఓటర్ జాబితాలను వేధిస్తున్న వ్యాధికి 'సర్' సరైన ఔషధమా? కాదా? అని తనిఖీ చేసేందుకు కాక ముందుగా నిర్ణయించిన సందేహాస్పద సామర్థ్యం కలిగిన ఔషధం ఎంత చక్కగా పనిచేస్తుందో నిర్ధారించుకునేందుకు బిహార్‌లో అమలుపరిచిన ప్రత్యేక సమగ్ర సవరణ ఒక దృష్టాంతమనేది స్పష్టం.

# ఉక్కు సంకల్పం,

## అచంచల నాయకత్వం పటేల్ సొంతం

మొదటి పేజీ తరువాయి

**దృఢమైన సంకల్పం పటేల్ సొంతం: లోకేశ్**

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్‌కు ఏపీ మంత్రి నారా లోకేశ్ నివాళులర్పించారు. దేశ ఐక్యతకు కృషి చేసిన వ్యక్తి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అని కొనియాడారు. దేశ తొలి హోంమంత్రిగా, ఉప ప్రధానిగా విశేష సేవలు అందించారన్నారు. దృఢమైన సంకల్పం, అచంచల నాయకత్వం ఆయన సొంతమని చెప్పారు. జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని పురస్కరించుకొని దేశానికి సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అందించిన సేవలను స్మరించుకుందామని పిలుపునిచ్చారు.

# మొంథా తుపాను..

## నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలి: పవన్

మొదటి పేజీ తరువాయి

అమరావతి: మొంథా తుపాను తీవ్రత దృష్ట్యా నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. కాకినాడ జిల్లా పరిధిలో పంట నష్టం, ఆస్తి నష్టం అంచనాలను పకడ్బందీగా రూపొందించాలని సూచించారు. అధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌ద్వారా సమీక్షించారు. తీర ప్రాంత గ్రామాల రక్షణపై బృహత్ ప్రణాళిక రూపొందించడంతో పాటు పంట నష్టపోయిన ప్రతి రైతుకీ న్యాయం జరగాలన్నారు. అలాగే, పిఠాపురం నియోజకవర్గంలో పరిస్థితిపైనా ఆరా తీశారు. ఏలేరు కాలువ గట్టు పటిష్ఠతకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. మల్లవరం పత్తి రైతులకు న్యాయం చేయాలన్న పవన్.. తుపాను అనంతర ఉపశమన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కాకినాడ జిల్లా కలెక్టర్, ఎస్పీ, డీఆర్‌వో, ఆర్డీవోలు, పడా ప్రాజెక్టు డైరెక్టర్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఇది కారు, బుల్డోజర్ మధ్య జరిగే ఎన్నిక: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్: అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో పలువురు ఎంఐఎం నేతలు కేటీఆర్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇచ్చిన హామీలు ఎందుకు అమలు చేయలేదని కాంగ్రెస్‌ను అడగాలన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచేది మాగంటి సునీతనే అని తెలిపారు. ఇది కారు, బుల్డోజర్ మధ్య జరిగే ఎన్నిక అని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక రౌడీయిజం పెరిగిపోయిందని విమర్శించారు. ఈ సర్కారు ఎవరినీ వ్యాపారాలు చేసుకోనివ్వడం లేదని దుయ్యబట్టారు.

# కెనడాలో హత్య కేసు.. భారత సంతతి వ్యక్తికి 25 ఏళ్ల జైలు

ఓ హత్య కేసుకు సంబంధించి భారత సంతతి వ్యక్తికి కెనడా (%ఝుఝుఝు%) కోర్టు 25 ఏళ్ల జైలు శిక్ష విధించింది. మూడేళ్లనాటి కేసులో మొత్తం ముగ్గురు దోషులుగా తేలారు. ఇద్దరు



యువకులకు 17 ఏళ్ల చొప్పున ఇప్పటికే శిక్ష ఖరారు కాగా.. తాజాగా భారత సంతతి వ్యక్తికి శిక్ష విధిస్తూ కెనడా న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

2022 అక్టోబర్ 17న వాంకోవర్‌లోని గోల్ఫ్ క్లబ్‌లో విశాల్ వాలియా అనే వ్యక్తి హత్యకు గురయ్యాడు. కారులో వెళ్తున్న సమయంలో విశాల్‌ను కాల్చి చంపిన నిందితులు.. అనంతరం అతడి కారును తగలబెట్టారు. భారత సంతతికి చెందిన బాలరాజ్ సింగ్ బాస్రాతో పాటు ఇక్బాల్ కాంగ్, డియాండ్రే బాప్టిస్ట్‌లు ఈ దారుణానికి ఒడిగట్టినట్లు దర్యాప్తులో వెల్లడైంది. సాక్ష్యాధారాలు మాయం చేసేందుకే వాహనాన్ని తగలబెట్టినట్లు తేలింది. దీంతో బస్రాతో సహా ముగ్గురిని దోషిగా తేల్చిన బ్రిటిష్ కొలంబియా సుప్రీం కోర్టు జ్యూరీ పెరోల్ లేని శిక్ష విధించింది. హత్యకు గురైన విశాల్‌కు అనేక నేరాలతో సంబంధం ఉన్నట్లు తెలిసింది.

## రెండుదేశాలపై ప్రభావం ఉండొద్దు కానీ.. ఆ బిడ్డ గురించే మా బాధ అంతా: సుప్రీంకోర్టు

బిడ్డ సంరక్షణపై భారత్‌కు చెందిన భర్త, రష్యాకు చెందిన భార్య చేస్తోన్న న్యాయ పోరాటం పై శుక్రవారం సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. రష్యా మహిళ ఆచూకీపై ఆ దేశ ఎంబసీ నుంచి తగిన స్పందన రాకపోవడంపై ఆందోళన వ్యక్తం చేసింది.

"రెండు దేశాల సంబంధాలను ప్రభావితం చేసే ఎలాంటి ఉత్తర్వులను మేం జారీ చేయాలని అనుకోవడం లేదు. ఇది ఒక చిన్నారికి సంబంధించిన కేసు. ఇది చాలా సున్నితమైన అంశం. తన తల్లితో ఉన్నందున ఆ బిడ్డ క్షేమంగా ఉన్నాడని మేం ఆశిస్తున్నాం. ఇది చిన్నారుల అక్రమ రవాణా కేసు కాదని మేం భావిస్తున్నాం" అని కోర్టు వ్యాఖ్యలు చేసింది. అలాగే ఆమె వివరాలను సేకరించేందుకు అధికారులకు రెండు వారాల గడువు ఇచ్చింది. గత విచారణలో కోర్టు స్పందిస్తూ.. "తల్లి లేక తండ్రికి ఇంతవరకు చిన్నారి కస్టడీ అప్పగించలేదు. సుప్రీంకోర్టు కస్టడీ నుంచి ఆ బిడ్డను లాగేసుకుపోయారు" అని తీవ్రంగా స్పందించిన సంగతి తెలిసిందే.

'అంత బాధ అవసరం లేదు.. కోర్టుకు వచ్చేయండి': సుప్రీం ఘాటు వ్యాఖ్యలు

తన నుంచి విడిపోయిన రష్యన్ మహిళ వద్ద ఉన్న బిడ్డ సంరక్షణ కోసం భారత్‌కు చెందిన తండ్రి పోరాడుతున్నాడు. గతంలో న్యాయస్థానం ఆదేశాలను ఆమె పట్టించుకోలేదని ఆరోపించారు. జులై 7 నుంచి బిడ్డతోపాటు ఆమె ఆచూకీ తెలియడం లేదని, ఆమెను కోర్టు పరిధి నుంచి తప్పించే ప్రయత్నం జరుగుతోందన్నారు. జులై 4న రష్యన్ ఎంబసీ వెనుక ద్వారం నుంచి ఓ దౌత్యాధికారి ఆమెను లోపలికి తీసుకువెళ్లినట్లు తెలుస్తోందన్నారు. ఆమె సరిహద్దు దాటి నేపాల్‌లోకి ప్రవేశించి.. అక్కడి నుంచి షార్జా మీదుగా రష్యా కు వెళ్లినట్లుగా భావిస్తున్నామని గత విచారణలో కేంద్రం వెల్లడించింది. మాస్కోలోని భారత ఎంబసీ ఆమె వివరాలు తెలుసుకునేందుకు ప్రయత్నించినా.. రష్యా అధికారుల నుంచి ఎలాంటి స్పందన రాలేదని విదేశాంగశాఖ వెల్లడించింది. దిల్లీ పోలీసులు ఇదే విషయాన్ని వెల్లడించారు. భర్త ఇచ్చిన ఫిర్యాదుపై వెంటనే స్పందించి ఉంటే.. ఆ మహిళ అంత సులువుగా దేశం దాటి వెళ్లగలిగేవారు కాదని కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆమె జాడ గుర్తించేందుకు ఇంటర్‌పోల్ సహాయం తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఇప్పటికే ఆదేశించింది.

# మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం



మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ పార్టీ తరఫున చాలా మంది ముస్లిం మైనార్టీలు ఎన్నికల్లో పోటీ చేసినప్పటికీ ఈసారి ఎక్కడా గెలవలేదు. దీంతో ఆ వర్గానికి కేబినెట్‌లో అవకాశం కల్పించేందుకు సాధ్యపడలేదు.కాగా.. అజాహరుద్దీన్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తాజాగా జరుగుతున్న జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధపడ్డారు. అయితే, ఆయనకు కాంగ్రెస్ అధిష్టానం ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టాలని నిర్ణయించింది. గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీలుగా అజాహరుద్దీన్, తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్‌ను కాంగ్రెస్ పార్టీ ఎంపిక చేసింది. అయితే, వీరిద్దరి నియామకానికి గవర్నర్ ఇంకా ఆమోదం తెలపలేదు. ఎమ్మెల్సీ నియామక పక్రియ పూర్తికాకపోయినప్పటికీ అజాహరుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేసేందుకు ఏఐసీసీ ఆమోదం తెలిపింది. 1963 ఫిబ్రవరి 8న హైదరాబాద్‌లో అజారుద్దీన్ జన్మించారు. అబిడ్స్‌లోని ఆల్ సెయింట్స్ హైస్కూల్‌లో పాఠశాల విద్యను అభ్యసించారు. నిజాం కాలేజీలో బీకాం చదివారు. మేనమామ జైనులాబుద్దీన్ స్ఫూర్తితో క్రికెట్ వైపు అడుగులు వేశారు. 1984లో అంతర్జాతీయ క్రికెట్‌లో రంగప్రవేశం చేశారు. అజారుద్దీన్ క్రికెటర్‌గా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తొలి మూడు టెస్టుల్లోనూ సెంచరీలతో సంచలనం సృష్టించారు. 1989లో భారత క్రికెట్ జట్టు కెప్టెన్‌గా భాధ్యతలు చేపట్టారు. 16 ఏళ్ల క్రికెట్ కెరీర్‌లో 99 టెస్టులు, 334 వన్డేలు ఆడారు. రిటైర్మెంట్ తర్వాత రాజకీయాల్లోకి వచ్చారు. 2009 ఫిబ్రవరి 19న కాంగ్రెస్‌పార్టీలో చేరారు. అదే సంవత్సరం యూపీలోని మొరాదాబాద్ స్థానం నుంచి ఎంపీగా గెలుపొందారు. 2018లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అజారుద్దీన్‌ను నియమించారు.

# సలహాదారులుగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావులు

మొదటి పేజీ తరువాయి

సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగించింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడంతో నిరాశ చెందిన సుదర్శన్ రెడ్డికి ఇప్పుడు కీలకమైన బాధ్యత లభించడం, పార్టీ అంతర్గత రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు. మంత్రి పదవి ఆశించిన మరో సీనియర్ నేత, మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. మొత్తానికి, బుజ్జగింపు చర్యలు సఫలీ కృతమైనట్లు కాంగ్రెస్ భావిస్తోంది. నిజామాబాద్ జిల్లా బోధన్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అభి వృద్ధి కార్యక్రమాల అమలు సలహాదారుడిగా నియమిస్తున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. సుదర్శన్ రెడ్డి కేబినెట్ సమావేశాలకు కూడా ప్రత్యేక ఆహ్వానితులుగా ఉంటారు. మంత్రుల నివాస ప్రాంగణంలో ఆయన క్వార్టర్ కేటాయించాలని కూడా ఆదేశాలు జారీ అయ్యాయి. అదే విధంగా మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు పౌరసర ఫరాల కార్పొరేషన్ చైర్మన్ పదవిని ప్రభుత్వం అప్పగించింది. ఆయనకు కూడా కేబినెట్ హోదా కల్పిస్తున్నట్టు ఉత్తర్వుల్లో పేర్కొంది.

# ఎపిలో ఎన్టీఆర్ వైద్యసేవలు పునరుద్ధరణ

మొదటి పేజీ తరువాయి

అయినా సమ్మె కొనసాగించడంతో మొత్తం బకాయిలు వన్ టైం సెటిల్‌మెంట్ కింద నవంబర్ చివరికల్లా చెల్లించాలని నిర్ణయించింది. మొత్తంగా ప్రభుత్వ ఆస్పత్రుల అసోషియేషన్‌తో రాష్ట్ర ప్రభుత్వం జరిపిన చర్చలు సఫలమయ్యాయి. ఈ క్రమంలో సమ్మె విరమించాలని ఎన్టీఆర్ వైద్య సేవ ట్రస్ట్ కింద ఉన్న స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ నిర్ణయించింది. వైద్య సేవా పథకం కింద సేవలన్నింటినీ పున:ప్రారంభించాలని నిర్ణయించినట్లు అసోసియేషన్ ప్రకటించింది.నవంబర్ 15లోపు 250 కోట్ల రూపాయలు విడుదల చేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని అసోషియేషన్ వెల్లడించింది. అన్ని బకాయిల పరిష్కారానికి ఒకేసారి సెటిల్‌మెంట్ విధానానికి ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చిందని పేర్కొంది. ఈ నిర్ణయాలు ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంలో ఆరోగ్య వ్యవస్థను మరింత బలోపేతం చేస్తాయని అసోసియేషన్ పేర్కొంది. ఈ మేరకు ఏపీ స్పెషాలిటీ ఆసుపత్రుల అసోసియేషన్ ప్రకటనను విడుదల చేసింది. తమ సమస్యల పరిష్కారానికి చొరవ చూపిన సీఎం చంద్రబాబు, ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ట్రస్ట్ వైస్ ఛైర్మన్ సుధాకర్, ఆరోగ్య శాఖ ప్రధాన కార్యదర్శి, ఆర్థిక శాఖ ప్రధాన కార్యదర్శి, వైద్య సేవ ట్రస్ట్ సీఈవోకు అసోసియేషన్ కృతజ్ఞతలు తెలియజేసింది.

# కొట్టుకుపోయిన మొత్తం ధాన్యం

మొదటి పేజీ తరువాయి

అయితే బుధవారం అర్ధరాత్రి వరకు భారీ వర్షం కురిసింది. దీంతో వెంకేపల్లి తుమ్మల చెరువు మత్తడి ఎక్కువ కావడంతో కట్టు కాలువలో ప్రవాహం పెరిగింది. వరద ఉధృతికి కట్టు కాలువ రెండు చోట్ల తెగిపోయింది. ఒక్కసారిగా వరద నీరు రావడంతో సైదాపూర్ కొనుగోలు కేంద్రం వద్ద పోసిన సుమారు 200 ట్రిప్పుల వడ్లు నీట మునిగాయి. ప్రవాహం ఎక్కువ కావడంతో పెద్ద మొత్తంలో వడ్లు కొట్టుకు పోయాయి. పలువురు రైతులు తీవ్రంగా నష్టపోయారు. ప్రతి ఏడు కొనుగోలు కేంద్రం వద్దనే వడ్లు పోస్తామని, ఈసారి కట్టు కాలువ తెగడంతో మా కష్టం అంత నీటి పలైందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా కట్టు కాలువ తెగడంతో వెంకేపల్లి, సైదాపూర్, జాగిరిపల్లి గ్రామాలలో వందలాది ఎకరాల్లో వరి పంట నీట మునిగింది. కట్టు కాలువ మమ్మల్ని నట్టేట ముంచిందని రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. పట్టణంలో 202 మిల్లి మీటర్ల వర్షం నమోదుకావడంతో కల్వర్టుల వద్ద వరద నీటికి సైదాపూర్-హుజురాబాద్ మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

# చాక్లెట్ ఆశ చూపి చిన్నారిపై అఘాయిత్యం

మొదటి పేజీ తరువాయి

అత్యాచారానికి గురైన బాలికను సీడబ్ల్యూసీ బృందం చౌటుప్పల్ ప్రభుత్వాస్పత్రిలో పరామర్శించింది. బాలిక ఆరోగ్య పరిస్థితి గురించి వైద్యులను అడిగి తెలుసుకుంది. అనంతరం మెరుగైన వైద్యం కోసం చిన్నారిని హైదరాబాద్‌లోని నీలోఫర్ ఆస్పత్రికి తరలించారు.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శనివారం నవంబర్ 01 2025

# భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

## (ఐక్యతా దినోత్సవం) భారతరత్న ఇందిరాగాంధీ వర్ధంతి



**తెలంగాణ తెలుగు తెలుగు ప్రతినిధి శేరిలింగంపల్లి**
శేరిలింగంపల్లి మండల విద్యాధికారి కార్యాలయం ప్రక్కన గల భవిత కేంద్రంనందు వల్లభాయ్ పటేల్ జయంతి , ఇందిరాగాంధీ వర్ధంతి కార్యక్రమం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధ్వర్యంలో పుష్పాంజలి ఘటించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి వెంకటయ్య విచ్చేసి విద్యార్థిని, విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్ళు, ఎరేజర్లు, బిస్కెట్లు, పాప్ కార్న్ ప్యాకెట్లు మొదలగునవి పంపిణీ చేసి తదనంతరం మాట్లాడుతూ " వల్లభాయ్ పటేల్ న్యాయవాదిగా, స్వాతంత్ర్య సమరయోధుడిగా, జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడిగా , ప్రజల సంక్షేమం కోసం అనేక సాంఘిక ఉద్యమాలను చేపట్టిన మహోన్నతుడు " అని కొనియాడారు. " ఆయన భారత రాజ్యాంగ రచనలో ముఖ్యపాత్ర పోషించారు. ప్రాథమిక హక్కుల కమిటీకి ఛైర్మెన్ గా కూడా వ్యవహరించారు. వారిని మహాత్మాగాంధీ సర్దార్ అనే బిరుదుతో సత్కరించారు. ఆయన స్వాతంత్ర్యానంతరం 500 లకు పైగా స్వదేశీ సంస్థానాలు ఇండియన్ యూనియన్ లో విలీనం కావడానికి కీలక పాత్ర పోషించారు. అలాగే జనాఘడ్, హైదరాబాదు లాంటి సంస్థానాలను ఇండియన్ యూనియన్ లో విలీనం చేసిన ఘనత వారిదే " అని పేర్కొన్నారు. " భారత ప్రభుత్వంలో ఉప ప్రధానిగా , కేంద్ర హోం శాఖామాత్యులుగా ఈ దేశానికి విశేషమైన సేవలు అందించారు. ఆయనను ఆధునిక అఖిల భారత సర్వీసుల స్థాపకుడిగా పిలుస్తారు. ఆయన అందించిన సేవలకు భారత ప్రభుత్వం భారతరత్న బిరుదుతో సత్కరించడంతో పాటు ఆయన జన్మదినాన్ని జాతీయ ఐక్యతా దినోత్సవంగా పాటిస్తున్నారు. పేదల పెన్నిధి బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతియైన శ్రీమతి ఇందిరాగాంధీగారు అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షురాలిగా, కేంద్ర మంత్రిగా, ప్రధానమంత్రిగా , అలీన దేశాల అధ్యక్షురాలిగా ఈ దేశానికి ,అలీన దేశాలకు విశేషమైన సేవలు అందించారు " అని కొనియాడారు. " ఆవిడ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో రాజ భరణాలు రద్దుతో పాటు బ్యాంకులను జాతీయం చేయడం జరిగింది. ఆవిడ మన దేశం రక్షణరంగంలో పటిష్టత పొందడం కొరకు అణుపరీక్షలు నిర్వహించడాన్ని ప్రోత్సహించారు. ఆవిడ ఉగ్రవాదాన్ని, వేర్పాటు వాదాన్ని కఠినంగా అణచి వేశారు. పూర్వపు తూర్పు పాకిస్తాన్ నేటి బంగ్లాదేశ్ ఏర్పడటానికి కారకులయ్యారు. పేదల సంక్షేమానికి 'గరీబీ హటావో' నినాదంతో 20 సూత్రాల ఆర్థిక కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టి ఈ వర్గాల సంక్షేమానికి కృషి చేసిన ధీరవనిత" అని కొనియాడారు. " ఆవిడ మన దేశానికి తొలి మహిళా ప్రధానమంత్రి. ఆవిడ ఉక్కుమహిళగా పేరుగాంచారు. ప్రపంచంలోనే ద్వితీయ మహిళా ప్రధానమంత్రిగా ఖ్యాతి గడించారు. ఆవిడ ప్రపంచస్థాయిలో శక్తివంతమైన నాయకురాలిగా పేరుగాంచారు. పటేల్ ఇందిరాగాంధీ జీవితాలను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ధైర్యముగా సమాజం ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాడాలి" తెలిపారు. ఈ సందర్భంగా అందరిచేత ఐక్యతా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు శివరామకృష్ణ, అమ్మయ్య చౌదరి, ప్రేమ్ సింగ్, కృష్ణ మరియు స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా .



**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 31 తెలుగు వెలుగు ప్రతినిధి**
రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా,మునిపల్లి మండలం పెద్ద చెల్మెడ కలాన్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (PACS) , నాఫెడ్ వారిచే మార్కెఫెడ్ ఆధ్వర్యం లో సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు .
ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ .. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మార్కెఫెడ్ ఆధ్వర్యం లో సోయాబిన్ రైతు సోదరులకు వ్యవసాయ శాఖ నిర్ణయించిన కనీస మద్దతు ధర 5328 రూపాయల ను కల్పించాలనే ప్రధాన లక్ష్యం తో సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్నిప్రారంభించామన్నారు రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నామన్నారు .అనంతరం సోయాబిన్ కొనుగోలు కేంద్రం పక్కన ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం లోని విద్యార్థులతో మాట్లాడారు . సమస్యల ను అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి , వైస్ చైర్మన్ వినయ్ , సీనియర్ నేతలు రాంరెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు సతీష్ , మాజీ zptc అసద్ పటేల్ లు పాల్గొన్నారు .

# జిల్లా పోలీసు కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించిన జిలా ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్

**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 31 తెలుగు వెలుగు ప్రతినిధి**
అనంతరం సిబ్బందితో ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్ మాట్లాడుతూ.., సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధులు, మొదటి భారత ఉప ప్రధాన మంత్రి, యూనియన్ హోమ్ మినిస్టర్, గొప్ప నాయకత్వ లక్ష్యాలు ఉన్న వ్యక్తి అని, స్వాతంత్ర్యం అనంతరం 565సంస్థానాలుగా ఉన్న భారత దేశాన్ని ఆయన పోరాట పటిమతో ఒక్కటిగా కలిపి "ఐక్య భారతదేశం"గా రూపొందించడం జరిగింది. దేశ ఐఖ్యతలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కృషికి ఆయనకు "భారత బిస్మార్క్" అనే బిరుదు లభించింది అన్నారు.1928లో బార్డోలీ రైతాంగ ఉద్యమం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అక్కడి రైతులు పన్నులు చెల్లించకుండా, అహింసాత్మకంగా పోరాటం చేయడంతో వల్లాభాయ్ పటేల్ గారి నాయకత్వంలో ఆ ఉద్యమంవిజయవంతమైందని, వల్లభాయ్ పటేల్ గారు నాయకత్వ లక్షణాలను మెచ్చి మహాత్మా గాంధీ ఆయనకు



"సర్దార్" అనే బిరుదును ఇచ్చారు అన్నారు.
సర్దార్ వల్లభాయ్ పటేల్ గారితో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం వుందని, 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ తెలంగాణ రాష్ట్రం నిజాం నిరంకుశ పాలనలో ఉండేదని, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి పోరాటపటిమతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సంస్థానం భారత దేశంలో విలీనం కావడం జరిగింది అన్నారు. వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన మహనీయుడికి ఘననివాళులు అర్పిస్తూ.., జాతీసమైక్యతకు



పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళ్యాణి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్.బి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్స్ సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, ఆర్.ఐ.లు రామారావ్, రాజశేఖర్, డానియోల్, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు: జిల్లా యస్.పి. శ్రీ పరితోష్ పంకజ్ ఐపియస్.

**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 31 తెలుగు వెలుగు ప్రతినిధి**



శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు అనగా నవంబర్ 1వ తేది నుండి 30 వరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా యస్.పి. పరితోష్ పంకజ్ ఐపియస్.ఒక ప్రకటనలో తెలియజేశారు.కావున సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్స్,సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీసూచించారు.అనుమతి లేకుండా పై చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీసు ఉన్నత అధికారి,సంగారెడ్డి జిల్లా..

# ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం..



## - పదవి విరమణ పొందుతున్న ఎస్ఐ.వెంకట్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ శ్రీ. పరితోష్ పంకజ్ ఐపిఎస్.

**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 31 తెలుగు వెలుగు ప్రతినిధి**
వెంకట్ రెడ్డిఎస్ఐపదవి విరమణ సందర్భంగా జిల్లా



పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..వెంకట్ రెడ్డి ఎస్ఐ -1984 లోపోలీస్ కానిస్టేబుల్స్ గాజిల్లాపోలీసు శాఖలో నియామకమై గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో సాధారణ విధులను నిర్వహిస్తూ, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో సైతం సమర్ధవంతంగా విధులను నిర్వహించడం జరిగిందని, తనకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ.. సబ్-ఇన్స్పెక్టర్స్ గాపదోన్నతి పొందడం జరిగిందిఅన్నారు.వెంకట్ రెడ్డి పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని, రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడుఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున అతనికి, అతని కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందింస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఆఫీస్ ఇన్స్పెక్టర్స్ కిరణ్ కుమార్, నాగేశ్వర్ రావ్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, ఆర్.ఐ. రామారావ్, డానియెల్, మరియు రిటైర్డ్ అవుతున్న వెంకట్ రెడ్డి ఎస్ఐ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిగా అజారుద్దీన్ నియామకంపై హర్షం

- షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్
- మైనార్టీలకు రాజకీయంగా చేయూతనిచ్చిన ప్రభుత్వం



తెలంగాణ ప్రభుత్వ క్యాబినెట్ లో మైనార్టీలకు ప్రాధాన్యత లేదని రాజకీయంగా మైనార్టీలను అణిచివేస్తున్నారని గతంలో విమర్శించిన ప్రతిపక్షాలకు చెంపపెట్టుగా రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజహారుద్దీన్ ను క్యాబినెట్ లోకి మంత్రిగా తీసుకోవడం శుభసూచకమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ కొనియాడారు. శుక్రవారం మొహమ్మద్ అజాహారోద్దీన్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా మహమ్మద్ అలీ ఖాన్ బాబర్ మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం మైనార్టీలకు తగిన ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. గతంలో మైనార్టీలకు ప్రభుత్వంలో చేయూత అందించలేదని రాజకీయంగా మైనార్టీల పక్షాన ఉన్నట్లు ప్రతిపక్షాలు ఒక దంపుడు ప్రకటన చేసే వారని ఇప్పుడు ఆజారుద్దీన్ మంత్రి పదవి ఇవ్వడంపై ప్రతిపక్షాలు హర్షం వ్యక్తం చేయాల్సిన అవసరం ఉందని హితవు పలికారు. కానీ మైనార్టీలకు మంత్రి పదవి ఇస్తే ప్రతిపక్షాలకు కడుపు ఉబ్బుతోందని విమర్శించారు. మైనార్టీల సంక్షేమం కోసం అజారుద్దీన్ కృషి చేయాలని ఈ సందర్భంగా బాబర్ కోరారు. మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం లో తగిన ప్రాధాన్యత కల్పించినందుకు ముస్లిం సమాజం తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితర మంత్రులకు ఎమ్మెల్యేలకు పార్టీ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు మేడం..

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని సదాశివపేటపోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ - 2K రన్"

## - 2K రన్" నుప్రారంభించిన డి వెంకటేష్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్

**సదాశివపేట అక్టోబర్ 31 తెలుగు వెలుగు ప్రతినిధి**
రాష్ట్రియ ఏకతా దివాస్ (రాష్ట్ర ఐక్యతా దినోత్సవం), సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని సందర్భంగా సదాశివపేటపోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ - 2K రన్" 2K రన్" నుప్రారంభించిన డి వెంకటేష్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్.ఉదయం 8:30 గంటలకు సదాశివపేట పట్టణ పోలీస్ స్టేషన్ నుండి సిద్దాపూర్ లో గవర్నమెంట్ హాస్పిటల్ సదాశివపేట వరకు రెండు కిలోమీటర్ల పరుగు పందెంను భారత ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని జాతీయ సమైక్యత దినోత్సవం ( RASHTRIYA EKTA DIWAS) సందర్భంగా సదాశివపేట పోలీసు వారు 'రన్ ఫర్ యూనిటీ" 2K రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగాఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి వెంకటేష్ మాట్లాడుతూ.., సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివాస్ గా పిలుస్తాం అన్నారు. వల్లభాయ్ పటేల్ గారి పోరాట పటిమ ద్వారా భారత దేశ చరిత్రలోనే ప్రఖ్యాత వ్యక్తిగా గుర్తింపు పొందారు, వల్లభాయ్ పటేల్ గారు రాష్ట్ర ఐక్యతకు చేసిన కృషి, నాయకత్వ లక్షణాలను మెచ్చి మహాత్మా గాంధీ గారు ఆయనకు






"సర్దార్" బిరుదును ఇచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారితో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం వుందని, 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ తెలంగాణ రాష్ట్రం నిజాం నిరంకుశ పాలనలో ఉండేదని, సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి పోరాటపటిమతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సంస్థానం భారత దేశంలో విలీనం కావడం జరిగింది అన్నారు. వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన మహనీయుడికి ఘననివాళులు అర్పిస్తూ.., జాతీసమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు స్వాతంత్ర్య సమరయోధులు, వివిధ సంస్థానాలుగా ఉన్న భారత దేశాన్ని ఒక్కతాటిపై తీసుకువచ్చి రాష్ట్ర ఐక్యతకు పాటుపడిన గొప్ప నాయకుడనీ, ఉక్కు మనిషిగా పిలవబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జ్ఞాపకార్థం గుజరాత్ లోని నర్మదా నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన 182 మీటర్ల విగ్రహాన్ని నిర్మించడం జరిగిందన్నారు. ఆయన జయంతి/ రాష్ట్రీయ ఏకతా దివాస్ ను పురస్కరించుకొని ఈ 2K రన్ లో సదాశివపేట పట్టణంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ రన్ ను విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ లు సిబ్బంది మరియు వివిధపాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగకుండా పరిశ్రమల యజమాన్యం భద్రతా చర్యలు చేపట్టాలి: పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్.

## - పరిశ్రమలలో భద్రతా ప్రమాణాలపై సమీక్ష.

**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 31 తెలుగు వెలుగు ప్రతినిధి**
జిల్లాలోని పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా యాజమాన్యాలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ , పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులతో జిల్లాలోని పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పరిశ్రమల్లో పనిచేసే ప్రతి కార్మికుడి భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలోని పరిశ్రమల యజమానులు తమ పరిశ్రమలలో ప్రమాదాలు జరగకుండా అవసరమైన అన్ని రకాల జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు చర్యలు చేపట్టాలని అన్నారు. అన్ని పరిశ్రమలలో పారిశ్రామిక మ్యాప్, సిబ్బంది పేర్లు, సేఫ్టీ మెజర్మెంట్స్ అన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని క్లస్టర్ సేఫ్టీ అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో డిసిఎల్ రవీందర్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు జిల్లా పరిశ్రమల కేంద్రం అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు కంప్యూటర్ బోధన తప్పనిసరి: పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్.

- పదవ తరగతిలో శతశాతం ఉత్తీర్ణత సాధించాలి
- కంకోల్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్.
- ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ బోధన తప్పనిసరి జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య.



**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 31 తెలుగు వెలుగు ప్రతినిధి**
మునిపల్లి మండలం ,కంకల్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయుల ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు విధానాన్ని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల హాజరు శాతం పెంచి, శత శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు కలెక్టర్ సూచించారు. మనబడి కార్యక్రమంలో నిర్మించిన మధ్యాహ్న భోజన పథకం, షెడ్డును కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల వాతావరణం బాగుందని ఉపాధ్యాయులను కలెక్టర్ అభినందించారు. నూతన మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు మధ్యాహ్న భోజన అందించాలని కలెక్టర్ ఉపాధ్యాయులను ఆదేశించారు. పాఠశాలలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ డి ఎస్ సి కార్పొరేషన్ /మండల ప్రత్యేక అధికారి రామాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నవంబర్ 2న నగర సంకీర్తన

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి అక్టోబర్ 31:**
జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నవంబర్ 2 న ఆదివారం ఉదయం 6 గంటలకు స్థానిక స్వర్ణకారుల మార్కెట్ లోని హనుమాన్ మందిరం ప్రాంగణంలో 179వ నగర సంకీర్తన నిర్వహించనున్నట్లు ఆ సంస్థ బాధ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. మొదట హరేకృష్ణ మహామంత్ర జపం తో కార్యక్రమాన్ని ప్రారంభించి, ప్రభుపాదుల వారి ప్రార్థన, శ్రీ కృష్ణ కీర్తనలు, కార్తీక మాసంలో ప్రతిరోజూ సాయంత్రం జరిగే దామోదర దీప హారతి లో పాల్గొనలేని వారికి దామోదర దీపారాధన, తులసి హారతి



సౌకర్యం కల్పించనున్నట్లు వారు వివరించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ ప్రతినిధి విభిషణ్ ప్రభుజీ ద్వారా సత్సంగ ప్రవచనం, నరసింహ ఆరతి ఉంటాయన్నారు. భక్తులు సంప్రదాయ వస్త్రధారణతో సంకీర్తన కార్యక్రమానికి రావాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా అదే రోజు సాయంత్రం దామోదర హారతి, తులసి పూజ, తదనంతరం భక్తులకు ప్రసాదం అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ ఆ గ్రామ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో అదే రోజు ఉదయం 7 గంటలకు గ్రామం లోని ఆంజనేయ స్వామి ఆలయంలో 144వ పల్లె సంకీర్తన జరుగుతుందని వివరించారు. గ్రామంలో ప్రధాన వీధుల గుండా సంకీర్తన చేస్తూ కృష్ణ కీర్తనలు, సత్సంగం, ఇత్యాది కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

# భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన సి డి సి చైర్మన్ గడీల రామ్ రెడ్డి



**సదాశివపేట అక్టోబర్ 31 తెలుగు వెలుగు ప్రతినిధి**
సదాశివపేట పట్టణంలోని భారతమాజీప్రధాని,సంక్షోభాలను సవాళ్లుగా స్వీకరించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహానియురాలి పటానికిస్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పులా మాల వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మునిపల్లి సత్యనారాయణ. పాత దొడ్డి విష్ణువర్ధన్ రెడ్డి. రాయపాడు రమేష్. మాజీ కౌన్సిలర్ గుండు రవి. మాజీ కౌన్సిలర్ శంకర్ గౌడ్. సజ్జి బాయ్. ఆశి రెడ్డి. అయూబ్.తదితరులు పాల్గొన్నారు...

# మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజారుద్దీన్

- అజారుద్దీన్ చేత ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్
- హాజరైన సీఎం, ఇతర మంత్రులు

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. నేడు శుక్రవారం మధ్యాహ్నం 12.15 గంటలకు ప్రమాణ స్వీకారం కార్యక్రమం జరిగింది. తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ.. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులో అజారుద్దీన్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. దీనికి సంబంధించి అధికారులు గురువారం నాడే అన్ని ఏర్పాట్లు చేశారు. రాజ్ భవన్ దర్బార్



హాల్‌ను ప్రోటోకాల్ అధికారులు పరిశీలించారు. మంత్రి ప్రమాణ స్వీకారం కార్యక్రమం నేపథ్యంలో సీటింగ్, తదితర అంశాలకు సంబంధించి అధికారులు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు హాజరయ్యారు.ఇదిలా ఉంటే అజారుద్దీన్ గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచే పోటీ చేసి ఓడిపోయారు. అయితే మాగంటి గోపినాథ్ మృతి తర్వాత జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యం కావడంతో.. ఈసారి కాంగ్రెస్ తరపున అజారుద్దీనే జూబ్లీహిల్స్ నుంచి బరిలో దిగుతారంటూ జోరుగా ప్రచారం సాగింది. కానీ చివరకు అజారుద్దీన్‌ను ఎమ్ఎల్‌సీ చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తాజాగా శుక్రవారం ఆయన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అజారుద్దీన్‌కు కేటాయించే శాఖల పైన సీఎం రేవంత్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం..

# కాంగ్రెస్లో భారీగా చేరికలు
# ఇంటింటి ప్రచారంలో నవీన్ యాదవ్

**జూబ్లీహిల్స్ (తెలుగు వెలుగు ప్రతినిధి ) అక్టోబర్ 31**
జూబ్లీహిల్స్ నియోజకవర్గం రహమత్ నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసే విధంగా పెద్ద ఎత్తున చేరికలు కొనసాగుతున్నాయి..ఈ క్రమంలో రహమాత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ లీడర్ యానమాల రాజు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా యానమాల రాజు మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం కోసం కష్టపడుతున్న నాయకుడు నవీన్ యాదవ్ అభివృద్ధి దృష్టికోణం, ప్రజల పట్ల ఉన్న ఆప్యాయం చూసి తాను కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు తెలిపారు..నవీన్ యాదవ్ యానమాల రాజు ని పార్టీ కండువా వేసి ఆహ్వానిస్తూ, రానున్న ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పని చేసి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు..ఈ చేరికతో రహమత్ నగర్ డివిజన్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి మరింత బలం చేకూరింది..స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రచార వేగాన్ని మరింత పెంచుకుంటూ జూబ్లీహిల్స్ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజల మధ్య విస్తృతంగా



పాదయాత్ర నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ రహమత్ నగర్ డివిజన్‌లోని %చీూజదీ% నగర్, ఓం నగర్, బ్రహ్మశంకర్ నగర్ ప్రాంతాల్లో ఈరోజు ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు..ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల సమస్యలను ఆరా తీశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాకతో జూబ్లీహిల్స్ అభివృద్ధి వేగం పెరిగిందని.. ప్రస్తుతం 150 కోట్ల రూపాయలు మంజూరు తో కొంతవరకు సీసీ రోడ్లు డ్రైనేజీ పనులు జరిగాయని తెలియజేస్తూ.. ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడుతూ నవంబర్ 11న జరిగే ఎన్నికల్లో "చేతి గుర్తుపై ఓటు వేసి



భారీ మెజార్టీతో గెలిపించి అభివృద్ధి పంథాను కొనసాగించాలని ప్రజలను కోరారు..ఈ సందర్భంగా ప్రజలు నవీన్ యాదవ్ కి విశేష స్పందన చూపారు. ఆయన అభివృద్ధి పట్ల చూపుతున్న కృషి, అందరికీ అందుబాటులో ఉండే నాయకుడిగా ఉన్న తీరుపై స్థానికులు ప్రశంసలు కురిపించారు..ఈ కార్యక్రమంలో రోడ్ల డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్రెడ్డి రామిరెడ్డి , తెలంగాణ బీసీ మహిళా బోర్డు సభ్యురాలు భాగ్యలక్ష్మి .స్థానిక నాయకులు కార్యకర్తలు పాల్గొని ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు..

# సేంద్రియ సాగుతోనే భవిష్యత్తుకు భద్రత
## - పి. ప్రావీణ్య జిల్లా కలెక్టర్.







**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 31 తెలుగు వెలుగు ప్రతినిధి**
సేంద్రీయ సాగు శిక్షణ పొందిన మహిళలకు సర్టిఫికెట్లు అందజేసిన కలెక్టర్.సేంద్రియ పద్ధతిలో పంటల సాగుతోనే భవిష్యత్తుకు భద్రత భద్రత ఉంటుందని ప్రాచీన పంటల సాగు ప్రాముఖ్యతను వివరిస్తూ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు.ఝరాసంగం మండలంలోని బిడెకన్నె గ్రామంలో అరణ్య అగ్రికల్చరల్ ఆల్టర్నేటివ్స్%-%లీడ్ నేచురల్ ఫార్మింగ్ ఇన్స్టిట్యూట్ ల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కృషి సఖి శిక్షణ కార్యక్రమం శుక్రవారం ముగిసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణానికి అనుకూలంగా, ఆరోగ్యానికి మేలు చేసే పంటల కోసం సేంద్రియ సాగు అత్యంత అవసరం అన్నారు. మన తాతలు సాగు చేసిన సాంప్రదాయ పంటలను తిరిగి అభివృద్ధి చేసేందుకు కృషి సఖి మహిళలు ముందుండాలి అని పేర్కొన్నారు.ఈనెల 27 నుండి 31 వరకు ఐదు రోజులపాటు జరిగిన ఈ శిక్షణలో నారాయణఖేడ్, రాయకోడ్, జహీరాబాద్ డివిజన్లకు చెందిన మొత్తం 15 మండలాల కృషి సఖి మహిళలు శిక్షణలో పాల్గొన్నారు. సేంద్రియ వ్యవసాయ పద్ధతులు, విత్తన పరిరక్షణ, స్థానిక జీవావరణానికి అనుగుణమైన పంటల సాగు వంటి అంశాలపై నిపుణులు కృషి సఖి మహిళలకు అవగాహన కల్పించారు.చివరి రోజున శిక్షణ పూర్తి చేసుకున్న కృషి సఖి మహిళలకు కలెక్టర్ ప్రావీణ్య సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖాధికారి శివప్రసాద్, సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీదేవి, వ్యవసాయ అధికారి ప్రేమలత, జహీరాబాద్, ఆర్డీఓ దేవుజా,సహాయ వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, స్థానిక తహసీల్దార్ తిరుమలరావు, ఎంపీడీవో మంజుల, మండల వ్యవసాయ అధికారి వెంకటేశ్, అరణ్య సీఈఓ పద్మ, నోడల్ ఆఫీసర్ స్నేహా, వివిధ అధికారులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్ సిద్ధాంతం

- షాద్ నగర్ ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్"
- మంత్రిగా అజారుద్దీన్ ఎంపికపై ఎమ్మెల్యే హర్షం
- మైనార్టీల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తదితర మంత్రులకు కృతజ్ఞతలు

సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతం అని షాద్ నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ "వీర్లపల్లి శంకర్"దఅన్నారు. రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ లోకి కాంగ్రెస్ మైనార్టీ సీనియర్ నాయకులు అజారుద్దీన్ ను మంత్రిగా నియమించడం ముస్లిం మైనార్టీలకు శుభ సూచకమని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హర్షం ప్రకటించారు. శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన పేర్కొంటూ.. మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందనీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీల సంక్షేమానికి కట్టుబడి ఉందని చెప్పడానికి ఈ నిర్ణయం ఒక నిదర్శనం అని ఆయన అన్నారు. మైనార్టీలకు అన్ని వర్గాలతో సమానంగా అన్ని సంక్షేమ పథకాలు వారికి



గౌరవ, సముచిత స్థానం లభించే విధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. మైనార్టీల కార్పొరేషన్ ద్వారా ఎన్నో రుణాలు అదేవిధంగా స్వయం ఉపాధికి చేయూత లాంటి కార్యక్రమాలు చేపట్టడంతో పాటు రాజకీయంగా వారికి అనేక అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. అజారుద్దీన్ మంత్రిగా ప్రత్యేకంగా నియమించడం మైనార్టీలపై కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి నిరూపిస్తుందని అన్నారు. కేంద్రంలో రాహుల్ గాంధీ నాయకత్వంలో అదేవిధంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యత సముచిత న్యాయం జరుగుతుందని అన్నారు. ముస్లిం మైనార్టీలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగా నిలుస్తుందని అన్నారు. ప్రతిపక్షాలు ఆరోపిస్తున్న విధంగా ఎలాంటి వాస్తవాలు లేవని కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు పూర్తి రాజకీయ అభివృద్ధి దిశగా భరోసా ఇస్తుందని అన్నారు. ప్రతిపక్షాలకు అవాకులు చావాకులు మాట్లాడటం అలవాటేనని ప్రజలు దీనిని నమ్మబోరని అన్నారు. అజారుద్దీన్ మంత్రిగా క్యాబినెట్ లోకి రావడం మైనార్టీలకు కొండంత అండగా నిలుస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన దక్షుడని వారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం సర్వతో ముఖాభివృద్ధి చెందుతుందని అన్నారు..

# రూ. 10 లక్షల హాషీష్ అయిల్ పట్టివేత..

- విశాఖ ఏజెన్సీ నుంచి హైదరాబాద్ కు తరలింపు.
- సంగారెడ్డి శంకరపల్లి కంది ప్రాంతంలో పట్టివేత.
- నిందితుడిపై గతంలో భారీగా కేసులు.

**సంగారెడ్డి అక్టోబర్ 31 తెలుగు వెలుగు ప్రతినిధి**
విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి గంజాయి నుంచి తయారు చేయబడిన రూ. 10 లక్షల విలువ చేసే 964 గ్రాముల హాషీష్ అయిల్ అక్రమంగాహైదరాబాద్‌కు తరలిస్తున్న సమయంలో శుక్రవారం సంగారెడ్డి ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెట్ టీమ్ పట్టుకున్నారు.గంజాయి, డ్రగ్స్, హాషీష్ అయిల్ లాంటి మాదక ద్రవ్యాలను రవాణ చేస్తున్న పలుమార్లు ఎక్సైజ్, పోలీసులకు పట్టుబడిన ఘటనలు హైదరాబాద్ కాటేదాన్ బృందవన్‌కాలనీకి చెందిన అనిల్‌కుమార్ యాదవ్‌పై ఉన్నాయి.
ఈ కేసుల్లో నిందితుడిగా ఉన్న అనిల్ కుమార్ మళ్లీ విశాఖ ఏజెన్సీ ప్రాంతం నుంచి హైదరాబాద్‌కు రవాణ చేస్తున్న అనిల్ కుమార్‌ను సంగారెడ్డి ఎన్‌ఫోర్స్ మెంట్ టీమ్ పట్టుకున్నారని మెదక్ డిప్యూటి కమిషనర్ జె. హరికిషన్ తెలిపారు.
విశాఖ ఏజెన్సీ నుంచి హాషీష్ అయిల్ హైదరాబాద్‌కు రవాణ అవుతుందనే పక్కా సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ మెదక్ టీమ్ అక్షయ ఫౌండేషన్ కంది




ప్రాంతంలో తనిఖీలు చేపట్టారు.కంది నుంచి శంకర్‌పల్లికి వెళ్లె రహదారిలో తనిఖీల్లో హాషీష్ అయిల్‌ను పట్టుకున్నారు.నిందితుడిని కూడ అరెస్టు చేశారు. ఆతడి వద్ద ఉన్న రూ. 10 లక్షల విలువ చేసే హాషీష్ అయిల్‌ను స్వాధీనం చేసుకొని సంగారెడ్డి ఎక్సైజ్ స్టేషన్‌లో అప్పగించారు.హాషీష్ అయిల్‌ను పట్టుకున్న కేసును ఏఈఎస్ కే. శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు గాంధీ నాయక్, వీణారెడ్డి,చంద్రశేఖర్, ఎస్సైలు అనిల్ కుమార్, యాదయ్య, దీలిప్ కుమార్,కానిస్టేబుళ్లు అలీం, అహ్మతుల్లా ఖరీం, రామరావు నాయక్ , మోహన్, ఉమారాణి, వివేక్, సయ్యద్ మూజామిల్‌లు పట్టుకున్నారు.

# రాష్ట్రీయ ఏకతా దివాస్ (రాష్ట్ర ఐక్యతా దినోత్సవం),

**– సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వజయంతినిసందర్భంగా సంగారెడ్డి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో "రన్ ఫర్ యూనిటీ – 2K రన్" – 2K రన్" ను ప్రారంభించిన ఎస్పీ శ్రీ పరితోష్ పంకజ్ ఐపిఎస్, అదనపు.కలెక్టర్ చంద్రశేఖర్**

**సంగారెడ్డి జిల్లా అక్టోబర్ 31 తెలుగు వెలుగు ప్రతినిధి**

రాష్ట్రీయ ఏకతా దివస్ (రాష్ట్ర ఐక్యతా దినోత్సవం), సర్దార్ వల్లభాయ్ పటేల్150వ జయంతిని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ – ఐబి వరకు 'రన్ ఫర్ యూనిటీ" 2%ఎ% రన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ఐపిఎస్ మాట్లాడుతూ.సర్ధార్ వల్లభాయ్ పటేల్ జయంతిని పురస్కరించుకొని ప్రతి సంవత్సరం అక్టోబర్ 31ని రాష్ట్రీయ ఏక్తా దివాస్ గా పిలుస్తాం అన్నారు. వల్లభాయ్ పటేల్ పోరాట పఠిమ ద్వారా భారత దేశ చరిత్రలోనే ప్రఖ్యాత వ్యక్తిగా గుర్తింపు పొందారు, వల్లభాయ్ పటేల్ రాష్ట్ర ఐక్యతకు చేసిన కృషి, నాయకత్వ లక్షణాలను మెచ్చి మహాత్మా గాంధీ ఆయనకు "సర్ధార్" బిరుదును ఇచ్చారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ గారితో మన తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం వుందని, 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ తెలంగాణ రాష్ట్రం




నిజాం నిరంకుశ పాలనలో ఉండేదని, సర్ధార్ వల్లభాయ్ పటేల్ గారి పోరాటపఠిమతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సంస్థానం భారత దేశంలో విలీనం కావడం జరిగింది అన్నారు.వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన మహనీయుడికి ఘననివాళులు అర్పిస్తూ.., జాతీసమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధులు,వివిధ సంస్థానాలుగా ఉన్న భారత దేశాన్ని ఒక్కతాటిపై తీసుకువచ్చిరాష్ట్ర ఐక్యతకు పాటుపడిన గొప్ప నాయకుడనీ,ఉక్కు మనిషిగా పిలవబడే సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి జ్ఞాపకార్ధం గుజరాత్ లోని నర్మదా నదిపై ప్రపంచంలోనే అత్యంత ఎతైన 182 మీటర్ల విగ్రహాన్ని




నిర్మించడం జరిగిందన్నారు. ఆయన జయంతి/ రాష్ట్రీయ ఏకతా దివాస్ ను పురస్కరించుకొని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఈ 'రన్ ఫర్ యూనిటీ" 2k రన్ నిర్వహించడం జరిగింది అన్నారు. ఈ 2k రన్ లో సంగారెడ్డి పట్టణంలోని వివిధ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు, వివిధ సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఈ రన్ ను విజయవంతం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్.బి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఆర్.ఐ.లు రామారావ్, రాజశేఖర్, డానియోల్, సిబ్బంది మరియు వివిహ పాఠశాలలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సొంత గూటికి చేరిన గంగారం సంగారెడ్డి

**– పార్టీ కండువను కప్పిన కె టి ఆర్**

**తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు పిలుపుమేరకు శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గంగారం సంగారెడ్డి పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. గురువారం జూబ్లీహిల్స్ ఎన్నికల్లో ప్రచారం నిర్వహిస్తున్న కేటీఆర్ నేరుగా గంగారం సంగారెడ్డికి ఫోన్ చేసి తన వార్ రూమ్ కి రావాలని పిలవడంతో సంగారెడ్డి వార్ రూమ్ కి వెళ్ళారు. గతంలో జరిగిన పరిణామాలు కేటీఆర్ కు సంగారెడ్డి తెలిపారు. ఎందువల్ల పార్టీని వీడవవలసి వచ్చిందో కులం కుశంగా వివరించారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పార్టీ కోసం కష్టపడిన వ్యక్తులమని అలాంటిది తమను కొంతమంది వెళ్లగొట్టారని ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ తనను దగ్గరకు చేర్చుకుందని వెల్లడించారు. గతంలో శేరిలింగంపల్లి బిఆర్ఎస్ ప్రధాన



కార్యదర్శిగా పనిచేశానని అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో సైతం ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నానని కేటీఆర్ కు వివరించారు. తన మీద నమ్మకం ఉంచి బిఆర్ఎస్ పార్టీలో చేరాలని కేటీఆర్ బలవంతంతో పార్టీ కండువా కప్పుకొనానని బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు గంగారం సంగారెడ్డి పేర్కొన్నారు. జరిగిన తీరు కు తాను చింతిస్తున్నానని. తమ దృష్టికి ఎందుకు తీసుకు రాలేదని సంగారెడ్డిని అడిగినట్లు తెలిసింది.గతంలో జరిగింది వదిలేసి ఇప్పుడు పార్టీలో చేరాలని తెలపడంతో పార్టీ కండువ కపుకోవలసి వచ్చిందన్నారు. ఏ విషయమైనా తమ దృష్టికి తీసుకురావాలని స్పష్టం చేశారు .తాను అన్ని విధాలుగా ఆదుకుంటానని సంగారెడ్డికి భరోసా ఇచ్చారు. జూబ్లీహిల్స్ లోని వార్ రూమ్ లో కేటీఆర్ బి ఆర్ ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా గంగారం సంగారెడ్డి మాట్లాడుతూ తన సొంత గొట్టిలోకి వచ్చినందుకు ఎంతో సంతోషంగా ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. పార్టీ కోసం పార్టీ అభ్యర్థుల విజయం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

# పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేలు నష్టపరిహారం ఇవ్వాలి

- సీసీఐ కొనుగోలు కేంద్రాలలో పెట్టిన నిబంధనలు తొలగించాలి
- తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి
- అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటన చేయాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు
- తెర్పొల్ గ్రామంలో సిపీయం పర్యటన

**సంగారెడ్డి జిల్లా కొండాపూర్ అక్టోబర్ 31 తెలుగు వెలుగు ప్రతినిధి**

జిల్లాలో మెంతాన్ తుఫాన్ వల్ల పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల నష్ట పర్యాయం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

నేడు సిపిఎం ఆధ్వర్యంలో కొండాపూర్ మండలంలోని తెర్పొల్ గ్రామంలో నష్టపోయిన పంట పొలాలను రైతులతో



కలిసి పరిశీలించడం జరిగింది . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంతన్ తుఫాను వలన రాష్ట్ర వ్యాప్తంగా సుమారు ఐదు లక్షలు ఎకరాల పంట పొలాలు దెబ్బతిన్నాయని అన్నారు. సంగారెడ్డి జిల్లాలో సుమారు 25 వేల ఎకరాలలో పంటలు నష్టపోయారనిఅన్నారు.పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలనికోరారు.రైతులకు పెట్టిన పెట్టుబడి కూడా ప్రస్తుతం వచ్చే పరిస్థితి లేదని అన్నారు. జిల్లాలో ప్రధానంగా పత్తి,వరి, మొక్కజొన్న, ఇతర కూరగాయ పంటలు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. వర్షం వలన పత్తి ఎకరాకు మూడు, నాలుగు క్వింటాలు కూడా సరిగా వచ్చే పరిస్థితి ప్రస్తుతం లేదని అన్నారు. సీసీఐ కొనుగోలు కేంద్రం వారు పెట్టిన నిబంధనలు రైతులకు ఇబ్బందులుగా ఉన్నాయని అన్నారు.తక్షణమే వాటిని తొలగించాలని అన్నారు వరి కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసి దేశానికి అన్నం పెడుతున్న రైతులను ఆదుకోవాలని అన్నారు. ప్రైవేటు రైస్ మిల్లర్స్ తక్కువ రేటు చెల్లిస్తూ రైతులు మోసం చేస్తున్నా వారిపై చర్యలు తీసుకోవాలనిఅన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో వ్యవసాయ అధికారులను పంపి పరిశీలన చేసి రైతాంగాన్ని ఆదుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కె. రాజయ్య, రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు బి.నరసింహారెడ్డి గ్రామ నాయకులు వెంకటేష్, మధు,రాజు,, రైతులు సురేష్ తదితరులు పాల్గొన్నారు

# దేశ రైతులకు,పేదలకు బ్యాంక్ లనుచేరువచేసినగొప్ప లీడర్ ఇందిరా గాంధీ

**– కులమతాల కు అతీతంగా పేద ప్రజలకు భూములు పంచిన ఘనత ఇందిరా గాంధీదిబలై పోతానని తెలిసి దేశం కోసం కటినమైన నిర్ణయాలు తీసుకున్న ధైర్యవంతురాలు ఇందిరా గాంధీ**

**సంగారెడ్డి అక్టోబర్ 31 తెలుగు వెలుగు ప్రతినిధి**

సంగారెడ్డిలో ఇందిరా గాంధీ 42 వ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డి లో ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన జగ్గారెడ్డి

దేశ ప్రజల కోసంతూటాలకు బలైన రోజు ఇది.బ్యాంక్ లను ప్రజల బ్యాంక్ గామార్చింది ఇందిరా గాంధీరైతులకు, పేదలకు బ్యాంక్ లను చేరువగా చేసింది బ్యాంక్ లను జాతీయం చేసిబ్యాంక్ లను జాతీయ ఆస్తులుగా మార్చింది జాతీయం చేయడం వల్ల నే గ్రామీణ స్థాయిలో బ్యాంక్ ల సేవలు సాధ్యం అయ్యాయి

ల్యాండ్ సీలింగ్ చట్టం తెచ్చి దేశం లోభూమిలేని పేదలకు భూములు పంచిన చరిత్ర ఇందిరాగాంధీ దిఇంటి స్థలం




లేని పేదలకు ఇందిరమ్మ జాగా లు ఇచ్చిన విషయాన్ని ఇప్పటికీ దేశ ప్రజలుగుర్తు చేసుకుంటున్నారుఇందిరా గాంధీ చనిపోయిన రోజు దేశం మొత్తం చీకటి ఆయిపోయింది

ఇందిరా గాంధీ హత్య చేయబడ్డ రోజు, సోనియా గాంధీ ఆమె తో పాటు ఉన్నారు.రక్తపు మడుగులో ఉన్న ఇందిరాగాంధీ గాంధీ పక్కన ఆరోజు సోనియా గాంధీ ఉన్నారు.బలై పోతానని తెలిసి కటినమైన నిర్ణయాలు తీసుకున్న ధైర్యవంతురాలు ఇందిరా గాంధీసోనియా గాంధీ ,రాహుల్ గాంధీ ల కుటుంబానిధి త్యాగాల చరిత్ర

ఆ కుటుంబం త్యాగాలు చేసిన సమయం లో మోడీ, అమిత్ షా, కేసీఆర్ లాంటి వాళ్ళంతా ఎక్కడున్నారు??ఎవరు ఒప్పుకున్నా, ఒప్పుకోకున్నా ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ల కుటుంబాని ది ఒక చరిత్ర

ఆరోజు ప్రతిపక్ష నేతగా ఉన్న వాజ్ పెయి సైతం ఇందిరా గాంధీ గారిని అపరఖాలికగా కొనియాడారు.

# కల్లుగీత కార్మిక సంఘం 3వ మాహాసభను జయప్రదం చేద్దాం

**-నవంబర్ 16న సంగారెడ్డిలో భారి ప్రదర్శన**

**-ఇంటికో మనిషి ఊరికో బండి తరలి వద్దాం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్**

**-టి. ఎఫ్. టి సభ్యులు పాల్గొని మహాసభను జయప్రదం చేయండి జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్**

**-గీత కార్మికులు గౌడ సోదరులు తరలిరావాలి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగన్న గౌడ్**

**తెలుగు వెలుగు సంగారెడ్డి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయంలో శుక్రవారం కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ఆశన్న గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ గౌడ్ మాట్లాడుతూ కల్లుగీత కార్మిక సంఘం సంగారెడ్డి జిల్లా మూడో మహాసభలను నవంబర్ 16వ తేదీ సంగారెడ్డి పట్టణంలో నిర్వహించడం. జరుగుతుందని అన్నారు.ఈ మాహాసభకు రాష్ట్ర నాయకులు, గౌడ ప్రజా ప్రతినిధులు, మేధావులు హాజరవుతున్నారని ఆయన తెలిపారు

# టీపీటీఎఫ్ తాడ్వాయి మండల అధ్యక్షుడు గా మహేందర్

**తెలుగు వెలుగు**




ములుగు తాడ్వాయి: అక్టోబర్ 31, తెలంగాణ ప్రోగ్రెస్సివ్ టీచర్స్ తాడ్వాయి మండల కమిటీనీ ఎన్నిక చేసినట్టు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లె నాగరాజు ఒక ప్రకటనలో తెలియజేసారు.మండల అధ్యక్షులుగా పంజాల మహేందర్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర రాజన్నను నియమించినట్టు తెలిపారు.ఈ సందర్భంగా పల్లె నాగరాజు మాట్లాడుతూ మండలంలో ఉన్న ఉపాధ్యాయుల, విద్యారంగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ మండలంలో సంఘం బలోపేతానికి కృషి చెయ్యాలన్నారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ మా నియామకానికి సహకరించిన జిల్లా కమిటీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అన్నారు.జిల్లా కమిటీ ఆదేశాలను పాటిస్తూ సంఘం బలోపేతం కోసం కృషిచేస్తాము అన్నారు.

# దేశ ఐక్యతకు ప్రతీక సర్దార్ వల్లభాయ్ పటేల్ కి ఘన నివాళులు



**తెలుగు వెలుగు వరంగల్**

వరంగల్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు కనుకుంట్ల రంజిత్ కుమార్ భారత ఐక్యత శిల్పి, ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించారు. 1875 అక్టోబర్ 31న గుజరాత్‌లో జన్మించిన పటేల్ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, దేశ తొలి ఉప ప్రధాని మరియు హోం మంత్రిగా సేవలందించారు. స్వాతంత్ర్యానంతరం 550కు పైగా సంస్థానాలను భారతదేశంలో విలీనం చేయడంలో ఆయన చూపిన అచంచల ధైర్యం, అద్భుత దూరదృష్టి దేశ చరిత్రలో చిరస్మరణీయం. హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయించి నిజాం పాలనకు ముగింపు పలికిన ధీరుడైన పటేల్ ని రంజిత్ కుమార్ స్మరించారు. "దేశ సమగ్రతకు తన జీవితాన్నే అర్పించిన ఉక్కు మనిషికి మా వందనాలు," అని పేర్కొన్నారు. భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ కి జయంతి సందర్భంగా నమస్సుమాంజలులు.

# ఉద్యోగుల పిల్లలకు ఫీజు రియంబర్స్మెంట్ చెక్కులు

**– అందజేసిన జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు**

**తెలుగు వెలుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 31**




సింగరేణి :కొత్తగూడెం ఏరియాలోని జె.వి.ఆర్ ఓసి నందు హెడ్ ఓవర్ మెన్ గా పనిచేయుచున్న విజయగిరి శ్రీనివాస్ కుమారుడు విజయగిరి సంతోష్ ఐఐటి ముంబై నందు కెమికల్ ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం విద్యను అభ్యసించుచున్నాడు అతనికి ఈ సంవత్సరముకు గాను లక్ష రూపాయల చెక్కును కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు శుక్రవారం న కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయం నందు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఉద్యోగుల పిల్లల ఉన్నత విద్యలు అభ్యసించుటకు సింగరేణి సంస్థ అందిస్తున్న సేవలను కొనియాడారు. ముఖ్యంగా చెక్కులు తీసుకుంటున్న విజయగిరి శ్రీనివాస్ కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ సింగరేణిలో పనిచేయుచున్న ఉద్యోగుల పిల్లలు వీరిని ఆదర్శంగా, స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత చదువులను అభ్యసించి, ఉన్నత శిఖరాలను అవరోదించాలని ఈ సందర్భంగా పత్రిక ప్రకటన ద్వారా కొత్తగూడెం ఏరియా ఉద్యోగులందరికీ తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎం తో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి.మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, మేనేజర్ పద్మావతి ఖని ఎం.వి.ఎన్. శ్యామ్ ప్రసాద్, డివై పిఎం జి. హరీష్, సీనియర్ పిఓ మజ్జి మురళి ఇతర సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రెయిన్ స్ట్రోక్తో వ్యక్తి మృతి

**తెలుగు వెలుగు అక్టోబర్ 31. కే యాదయ్య**



నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కాలేరు చరణ్(40) బ్రెయిన్ స్ట్రోక్తో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. నాలుగు రోజుల క్రితం నారాయణఖేడ్లో చరణ్ కు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో చికిత్స నిమిత్తం హైదరాబాద్కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చరణ్ మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# వెల్దుర్తి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2కె రన్ కార్యక్రమాన్ని నిర్వహించిన వెల్దుర్తి ఎస్సై రాజు

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 31**



మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో శుక్రవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 2k రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై రాజు మాట్లాడుతూ వెల్దుర్తి మండల కేంద్ర సమీపంలోని స్థానిక గంగమ్మ దేవాలయం నుండి ఒకే రన్ కార్యక్రమాన్ని నిర్వహించామని ఆయన తెలియజేశారు స్థానిక పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి యువజన సంఘాలు, పలు పార్టీల నాయకులు పోలీస్ సిబ్బంది హాజరయ్యారు. ఈ సందర్భంగా రెండు కిలోమీటర్ల మేర రన్ నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన ఒకే రన్నింగ్ లో ప్రథమ బహుమతి తూప్రాన్ కు చెందిన మను తేజ్ ద్వితీయ బహుమతి ఉప్పు లింగాపూర్ గ్రామానికి చెందిన శశాంక్ తృతీయ బహుమతి నెల్లూరు గ్రామానికి చెందిన జస్వంతులను వారిని అభినందించారు యువత సర్దార్ వల్లభాయ్ పటేల్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. జాతీయ సమైక్యత కోసం పోరాటం చేసిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. యువత ఆరోగ్యంగా ఉండాలంటే తప్పనిసరిగా గంటపాటు వ్యాయామం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ కిష్టా గౌడ్ రామచంద్రారెడ్డి సాగర్ లక్ష్మయ్య పోలీస్ శాఖ సిబ్బంది నాయకులు మాజీ వైస్ చైర్మన్ సుధాకర్ గౌడ్ సొసైటీ డైరెక్టర్ కిష్టా గౌడ్ జీతయ్య గారి కృష్ణ పలు గ్రామాల యువజన సంఘాల సభ్యులు యువకులు పాల్గొన్నారు

# డిసి ఎం ఎస్ ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం





**తెలుగు వెలుగు, అందోలు ప్రతినిధి:**
అందోల్ మండలం బ్రాహ్మణపల్లి , తలేల్మ గ్రామాలలో వరి కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రస్తుతం ఏర్పాటు చేసినా కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి మద్దతు ధర బోనస్ పొందాలని రైతులు దళారులకు ధాన్యం విక్రయించి నష్టపోవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మక్త జగన్మోహన్ రెడ్డి, డాకుర్ మాజీ సర్పంచ్ పూజా రమేష్ గౌడ్,అక్సన్పల్లి పిఏసి ఎస్ చైర్మన్ నరేందర్ రెడ్డి, అక్సన్పల్లి మాజీ సర్పంచ్ అశోక్, మరియు కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ ఐక్యత, సమగ్రతకు పటేల్ స్ఫూర్తి చిరస్మరణీయం

- వేములవాడ రూరల్ ఎస్సై చల్లా వెంకట్రాజం
- వల్లభాయ్ పటేల్ జన్మదిన సందర్భంగా రన్ ఫర్ యూనిటీ
- పాల్గొన్న విద్యార్థులు, యువత, ప్రజలు, క్రీడాకారులు, పోలీస్ సిబ్బంది






**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
దేశ ఐక్యత సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ స్ఫూర్తి చిరస్మరణీయమని వేములవాడ రూరల్ ఎస్సై చల్లా వెంకట్రాజం అన్నారు. శుక్రవారం పటేల్ 150వ జయంతి సందర్భంగా వేములవాడ రూరల్ మండలం మర్రిపల్లి గ్రామ కస్తూరిభా విద్యాలయం నుండి మర్రిపల్లి బస్టాండ్ వరకు రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా 2కె రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకట్రాజం మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆలోచనలు, స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా జాతీయ ఐక్యత పట్ల ప్రజల్లో చైతన్యం పెంపొందుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల విద్యాధికారి లోకిని కిషన్, ఏఎస్ఐ రవీందర్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ ఆంజనేయులు, కానిస్టేబుల్ లు రాజశేఖర్, సతీష్, రమేష్, ఆరిఫ్, దేవరాజు, వినయ్ కుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, యువత, క్రీడాకారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జాడి బాల్రెడ్డి ఆధ్వర్యంలో వల్లభాయ్ జయంతి వేడుకలు.

**తెలుగు వెలుగు కరీంనగర్ అక్టోబర్ 31**



కరీంనగర్ రేకుర్తి 18,19వ డివిజన్లో జాడి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ 150వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం మాట్లాడుతూ నైజం ప్రభుత్వంలో రాజకార్లు చేసిన దౌర్జన్యం ప్రజల పై చేసిన చిత్రహింసలను చూసి సర్దార్ వల్లభాయ్ పటేల్ ద్రిగ్బంధికి గురై నెహ్రూ దృష్టికి తీసుకువెళ్లిన ప్రయోజనం లేకపోవడంతో ఆయనే స్వయంగా నైజాం ప్రభుత్వం అరాచకాలను చూసి సర్దార్ వల్లభాయ్ పటేల్ సరైన సమయం చూసి సైనిక చర్యను చేపట్టి నైజం ప్రభుత్వాన్ని భారతదేశంలో విలీనం గొప్ప నాయకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ ను గౌరవించి ఆయన ఆశయాలనుకున్న సాగించాలని అన్నారు .ఇట్టి కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గోదారి నరేష్, అస్తపురం అంజయ్య, కుంభాల కిష్టయ్య, శ్రీధర్, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలు

## నివాళులర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే

**తెలుగు వెలుగు ప్రతినిధి రాజన్న సిరిసిల్ల**



సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించిన అనంతరం జిల్లా అధికారులు పోలీస్ సిబ్బందిచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను జిల్లా ఎస్పీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సి.ఐ లు రవి, నాగేశ్వరరావు, ఆర్.ఐ లు రమేష్, మధుకర్ , యాదగిరి, ఎస్.ఐ లు కిరణ్ కుమార్, సాయి కిరణ్, శ్రీనివాస్, కార్యాలయ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన క్రీడాకారుడు కిరణ్ క్రిస్టోఫర్‌కు సన్మానం

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 31:**



సింగరేణి ఆర్జి-2 ఏరియా వర్క్‌షాప్‌లో జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తూ శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన కోల్ ఇండియా స్థాయి క్రికెట్, ఫుట్‌బాల్ క్రీడాకారుడు జూపాక కిరణ్ క్రిస్టోఫర్‌ను సింగరేణి క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్జి-2 ఏరియా వర్క్‌షాప్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి వివిధ ఏరియాలకు చెందిన సింగరేణి క్రీడాకారులు హాజరై, కిరణ్ క్రిస్టోఫర్-నళిని దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు బహూకరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కిరణ్ ఒక మంచి ఉద్యోగి, పూర్తి స్థాయి నైపుణ్యం కలిగిన క్రీడాకారుడని కొనియాడారు. పలు స్థాయి పోటీలలో పాల్గొని సింగరేణికి విశిష్ట గౌరవం తీసుకువచ్చారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ముకేష్ కుమార్, అసిఫ్ యాసిన్, కెఎల్ఎన్ ప్రసాద్, కుశనపల్లి శంకర్, ఆరె శ్రీనివాస్, బుర్ర దేవేందర్ గౌడ్, అల్లం రమేష్, పాముల శేషగిరి, గంధం శ్రీనివాస్, దగ్గుల శ్రీనివాస్, నరసింహారెడ్డి, చంద్రపాల్, తాండూరి సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సరిపెల్లి కార్తీక్



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణ ట్రాక్టర్స్ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా 71 ఓట్ల భారీ మెజారిటీతో పట్టణానికి చెందిన సరిపెల్లి కార్తీక్ గెలుపొందారు. శుక్రవారం అధ్యక్ష స్థానానికి జరిగిన ఎన్నికల్లో మొత్తం 218 ఓట్లు ఉండగా, 203 ఓట్లు పోలయ్యాయని, అందులో అధ్యక్షునిగా బరిలో ఉన్న అనుముల బాలయ్యకు 66 ఓట్లు, సరిపెల్లి కార్తీక్ కు 137 ఓట్లు రాగా, 71 ఓట్ల మెజార్టీతో సరిపెల్లి కార్తీక్ గెలుపొందినట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ ట్రాక్టర్ ఓనర్లు ఎదుర్కొంటున్న సమస్యలను స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానని, భారీ మెజార్టీతో గెలిపించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

# సలహాదారులుగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావులు

**- ఇద్దరికీ క్యాబినేట్ హోదాతో నియామకాలు**

**తెలుగు వెలుగు హైదరాబాద్,అక్టోబర్31**
సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగించింది. కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడంతో నిరాశ చెందిన సుదర్శన్ రెడ్డికి ఇప్పుడు కీలకమైన బాధ్యత లభించడం, పార్టీ అంతర్గత రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు.

# మీ చదువుకు మా భరోసా..

**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 31:**



హైదరాబాద్ మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్న కరీంనగర్ జిల్లాకు చెందిన నివేదిత అనే విద్యార్థినికి కేటీఆర్ గిఫ్ట్ స్మైల్ పిలుపులో భాగంగా శుక్రవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, విహెచ్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వ్యాల్ల హరీష్ రెడ్డి, కల్వకుంట్ల తారక రామారావుతో కలిసి ఒక లాప్ టాప్ ని అందజేశారు. కేటీఆర్ గిఫ్ట్ స్మైల్ అనే ఒక పిలుపు ద్వారా ఎంతో మంది పేదలకు భరోసాగా మేమున్నామని విహెచ్ ఆర్ ఫౌండేషన్ ద్వారా, బిఆర్ఎస్ పార్టీ ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఎందరికో అపన్న హస్తం అందించామని, భవిష్యత్తులో రామగుండం నియోజకవర్గంలోని పేదలకు అత్యవసర పరిస్థితుల్లో అండగా నిలిచేందుకు ముందుంటామని హరిష్ రెడ్డి తెలిపారు.

# నిజాయితీ చాటుకున్న ఆలయ ఉద్యోగి

**- భక్తురాలికి హ్యాండ్ బ్యాగ్ అందజేత**

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**



వేములవాడ శ్రీ భీమేశ్వరాలయ లడ్డూ కౌంటర్ లో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగి ఏరెడ్డి బాల్ రెడ్డి భక్తురాలికి హ్యాండ్ బ్యాగ్ అందజేసి నిజాయితీ చాటుకున్నాడు. వివరాల్లో కెళితే.. కంది కట్కూర్ కు గ్రామానికి చెందిన భక్తురాలు శుక్రవారం భీమేశ్వరాలయానికి దర్శనానికి వచ్చింది. దర్శనం అనంతరం లడ్డూ ప్రసాదం కొనుగోలు చేసి హ్యాండ్ బ్యాగ్ అక్కడే మరిచిపోయింది. అది గమనించిన ఔట్సోర్సింగ్ ఉద్యోగి బాల్ రెడ్డి హ్యాండ్ బ్యాగ్ ను భక్తురాలికి అప్పగించాడు. హ్యాండ్ బ్యాగ్ అప్పగించిన ఉద్యోగికి భక్తురాలు కృతజ్ఞతలు తెలిపింది.

# నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి

## ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించిన సుడా చైర్మన్ .



**తెలుగు వెలుగు కరీంనగర్ అక్టోబర్ 31**
మాజీ ప్రధాని ఇందిరాగాంధీ వర్ధంతి నగర కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఇందిరా చౌక్ వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గరీబీ హటావో నినాదంతో దేశంలో ప్రతి ఒక్కరికి పక్కా ఇల్లు ఉండాలని ఆనాడే ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి ఇచ్చిందని అప్పటి నుండి ఇప్పటి వరకు ఆ పథకం కొనసాగుతుందని అన్నారు. దేశ సమైక్యత కోసం పాటు పడిన ఇందిరాగాంధీ కొన్ని దుష్ట శక్తులకు బలి కావలసి వచ్చిందని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్దులమై పని చేయాలని నరేందర్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కొరివి అరుణ్ కుమార్,పులి ఆంజనేయులు గౌడ్,చర్ల పద్మ,ఎండి చాంద్,బొబ్బిలి విక్టర్,దండి రవీందర్,అహ్మద్ అలీ,అష్రాఫ్,వంగల విద్యా సాగర్,చింతల కిషన్,రాజిరెడ్డి,షబానా మహమ్మద్,జ్యోతిరెడ్డి,బషీర్,భారీ,హసీనా,శిల్ప తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ తో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం

## -సంగారెడ్డి జిలా ఎస్పీ పరితోష్ పంకజ్

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**



సర్దార్ వల్లభాయ్ పటేల్ తో తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేక అనుబంధం ఉందని, 1947 ఆగస్టు 15న మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. కానీ తెలంగాణ రాష్ట్రం నిజాం నిరంకుశ పాలనలో ఉండేదని, సర్దార్ వల్లభాయ్ పటేల్ పోరాటపఠిమతో 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ సంస్థానం భారత దేశంలో విలీనం కావడం జరిగిందని సంగారెడ్డి జిలా ఎస్పీ పరితోష్ పంకజ్ అన్నారు. శుక్రవారం స్వాతంత్ర్య సమరయోధులు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి, రాష్ట్రీయ ఐక్యత దినోత్సవాన్ని పురస్కరించుకుని సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ ఫోటోకు పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిలా ఎస్పీ సిబ్బందితో ఏక్తా దివాస్ ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వందలాది సంస్థానాలను ఒక్కటి చేసిన మహనీయుడికి ఘననివాళులు అర్పిస్తూ జాతీ సమైక్యతకు పునరంకితమై మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే స్వాతంత్ర్య సమరయోధులకు మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ స్వాతంత్ర్య సమరయోధులు, మొదటి భారత ఉప ప్రధాన మంత్రి, యూనియన్ హెూమ్ మినిస్టర్, గొప్ప నాయకత్వ లక్ష్యాలు ఉన్న వ్యక్తి అని, స్వాతంత్ర్యం అనంతరం 565 సంస్థానాలుగా ఉన్న భారత దేశాన్ని ఆయన పోరాట పఠిమతో ఒక్కటిగా కలిపి "ఐక్య భారతదేశం"గా రూపొందించారని, దేశ ఐఖ్యతలో సర్ధార్ వల్లభాయ్ పటేల్ కృషికి ఆయనకు "భారత బిస్మార్క్" అనే బిరుదు లభించిందన్నారు.1928లో బార్డోలీ రైతాంగ ఉద్యమం బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా అక్కడి రైతులు పన్నులు చెల్లించకుండా, అహింసాత్మకంగా పోరాటం చేయడంతో వల్లాభాయ్ పటేల్ నాయకత్వంలో ఆ ఉద్యమం విజయవంతమైందని, పటేల్ నాయకత్వ లక్షణాలను మెచ్చి మహాత్మా గాంధీ ఆయనకు "సర్ధార్" అనే బిరుదును ఇచ్చారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, ఎఆర్ డిఎస్పీ నరేందర్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి కళ్యాణి, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఎస్.బి ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్, ఇన్స్పెక్టర్స్ సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, ఆర్.ఐ.లు రామారావ్, రాజశేఖర్, డానియోల్ తోపాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వార్షిక పరీక్షలు టైం టేబుల్ విడుదల

– కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 31**

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలోని శ్రీమతి రాయరావు సరస్వతి మెమోరియల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలుగు వెలుగు ప్రతినిధితో చరవాణి ద్వారా మాట్లాడుతూ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ వార్షిక పరీక్షల టైం టేబుల్ విడుదలయ్య ని తెలియజేశారు 2026 ఫిబ్రవరి 25వ తేదీ నుండి మార్చి నెల 13వ తేదీ2026 వరకు వార్షిక పరీక్షలు జరుగుతాయని ఆయన తెలియజేశారు విద్యార్థులందరూ పరీక్ష ఫీజు 1 వ తేదీ నవంబర్ 2025 నుండి 14 నవంబర్ 2025 వరకు ఎలాంటి అపరాధ రుసుము లేకుండా చెల్లించడానికి అవకాశం ఉంది కావున కళాశాలలో చదువుతున్న విద్యార్థులందరూ కూడా పరీక్ష ఫీజు చెల్లించగలరు. ప్రథమ సంవత్సరం చదువుతున్న ఆర్ట్స్ సైన్స్ విద్యార్థులు అందరూ కూడా 630 రూపాయలు చెల్లించాలి. ద్వితీయ సంవత్సరం ఆర్ట్స్ విద్యార్థు లు 630 రూపాయలు సైన్స్ విద్యార్థులు 870 రూపాయలు చెల్లించాలిని. ఆయన తెలియజేశారు ప్రథమ సంవత్సరం విద్యార్థులకు జనవరిలో ఇంగ్లీష్ ప్రాక్టికల్ , ఎథిక్స్ అండ్ హ్యూమన్, వాల్యూస్ ఎన్విరాన్మెంట్ ఎడ్యుకేషన్ పరీక్ష ఉంటుంది. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు జనవరిలో ఇంగ్లీష్ ప్రాక్టికల్ ఫిబ్రవరిలో సైన్స్ విద్యార్థులకు బోటనీ, జువాలజీ, ఫిజిక్స్ ,కెమిస్ట్రీ ప్రాక్టికల్స్ ఉంటాయి కావున ఫీజు చెల్లించిన ప్రతి విద్యార్థి హాజరుకావాలని తెలియజేశారు పరీక్ష రాసినటువంటి సమయంలో విద్యార్థిని విద్యార్థులు ఎటువంటి భయాందోళనలకు కానవసరం లేదని అభ్యంతర ప్రశ్నలు వచ్చిన ఇన్విజిలేటర్ ను అడిగి తెలుసుకొని వారి సమస్యలను పరిష్కరించుకొని పరీక్షలు యధావిధిగా వ్రాయాలని విద్యార్థులు ఎలాంటి ఆలోచింపకుండా పరీక్షకు యధావిధిగా సజావుగా రాసి ఉత్తరులై మన కళాశాలకు ఎనలేని పేర్లు తేవాలని ఇప్పటికే వెల్దుర్తి మండల కేంద్రంలో ఉన్నటువంటి శ్రీమతి రాయరావు సరస్వతి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎంతో పేరు ఉన్నదని అలాంటి పేరును ఈ సంవత్సరం పరీక్షలు రాస్తున్న విద్యార్థులు విద్యార్థులు కూడా గతంలో రాసినటువంటి విద్యార్థుల ను ఆదర్శంగా తీసుకొని వార్షిక పరీక్షలు విద్యార్థిని మనసులో ఎటువంటి భయంకరంగా పెట్టుకొని రాయకుండా ధైర్యంగా పరీక్షలు రాసేటట్టు ప్రథమ పాదంగా పరీక్షలు రాస్తే పాస్ అయ్యే అవకాశాలు ఎంతో ఉన్నాయని ఆయన తెలియజేశారు

# జాతీయ ఐక్యత దినోత్సవం సందర్భంగా తూప్రాన్ పోలీసుల ఆధ్వర్యంలో 2కే రన్



– తూప్రాన్ సిఐ రంగ కృష్ణ





**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 31**

జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని తూప్రాన్ పోలీసుల ఆధ్వర్యంలో యువతను ఏకతాటిపైకి తెచ్చే ప్రయత్నంగా శుక్రవారం ఉదయం 2కే రన్‌ను ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్ చౌరస్తా నుంచి పోతరాజుపల్లి చౌరస్తా వరకు సాగిన ఈ రన్‌లో సుమారు మూడు వందల మంది యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంగ కృష్ణ మాట్లాడుతూ ౦మన ఐక్యతే దేశానికి బలం. సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్ జయంతి సందర్భంగా జరుపుకునే జాతీయ ఐక్యత దినోత్సవం దేశ సమగ్రతకు ప్రతీక” అని తెలిపారు.భారత రాజకీయ ఏకీకరణలో పటేల్ చేసిన సేవలను గుర్తు చేస్తూ ఆయన చెప్పారు ౦ “భారత ప్రభుత్వం 2014లో ఈ దినోత్సవాన్ని అధికారికంగా ప్రవేశపెట్టింది. దేశ ఐక్యతను, సమగ్రతను పెంపొందించడం మరియు పటేల్ చేసిన కృషిని గుర్తించడం ఈ కార్యక్రమాల ఉద్దేశ్యం” అన్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు ఎవరైనా గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని సిఐ హామీ ఇచ్చారు.అనంతరం ఎస్ఐ శివానందం మాట్లాడుతూ, యువతలో ఐక్యతా భావన పెంపొందించేందుకు ఈ రన్ నిర్వహించామని తెలిపారు. పాల్గొన్న యువతకు బహుమతులు అందజేశారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడే దిశగా ప్రతి యువకుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యువకులు సంతోష్ రెడ్డి, మహ్మద్ హమ్మద్, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్, సీనియర్ జర్నలిస్ట్ కేశవ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటోల్ల శివకృష్ణ గౌడ్, గైనిభైటి భాస్కర్ గౌడ్, సతీష్ చారి, ఇమాంపూర్ బక్క నవీన్ గౌడ్, ధాతర్ పల్లి జయరాములు ముదిరాజు, బందేల నరేష్, ప్రముఖ గాయకుడు ముత్తిగల్ల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం అద్భుత విజయం.ప్రజల్లో జాతీయ ఐక్యతా స్ఫూర్తి.





**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 31**

ముఖ్య అథిదులుగా కేంద్ర ప్రభుత్వము ప్రధానం చేసే కేంద్ర సాహిత్య అవార్డు గ్రహీత , రాష్ట్ర ప్రభుత్వం అందించే కాళోజి అవార్డు గ్రహీత నలిమెల భాస్కర్ , దాశరధి అవార్డు గ్రహీత అన్నవరం దేవేందర్ పాల్గొన్నారు.

భారత దేశ ఉక్కు మనిషి, స్వతంత్ర భారత తొలి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని, రాష్ట్రీయ ఏక్తా దివస్(జాతీయ ఐక్యతా దినోత్సవం) సందర్భంగా కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 కిలోమీటర్ల ‘రన్ ఫర్ యూనిటీ’ కార్యక్రమం విజయవంతమైంది.

జాతీయ ఐక్యతను పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ పరుగులో విద్యార్థులు, యువత, క్రీడాకారులు, పోలీస్ అధికారులు, సిబ్బంది అత్యంత ఉత్సాహంగా పాల్గొని జాతీయ సమైక్యత పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.

ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ భారతదేశాన్ని సంఘటితం చేయడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ కీలక పాత్ర పోషించారని సీపీ కొనియాడారు. యూనిటీ ఇన్ డైవర్సిటీ (భిన్నత్వంలో ఏకత్వం) మన దేశ గొప్పతనమని, ఇది మన సంస్కృతికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.దేశ ఐక్యత, సమగ్రత కోసం పటేల్ చేసిన కృషి చరిత్రలో చిరస్మరణీయమని, ఆయన ఆదర్శాలు నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు. రన్ ఫర్ యూనిటీ వంటి కార్యక్రమాల ద్వారా ప్రజల్లో జాతీయ ఐక్యత పట్ల చైతన్యం పెరుగుతుందని సీపీ పేర్కొన్నారు. మాతృదేశ సేవలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించి, యావత్ భారతావనిలోని ప్రజలందరూ ఒకే కుటుంబ సభ్యులుగా భావించినప్పుడే స్వాతంత్ర్య సమరయోధులకు నిజమైన నివాళి అర్పించినట్టు అవుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం ద్వారా కరీంనగర్ నగరంలో జాతీయ ఐక్యతా స్ఫూర్తి, దేశభక్తి వెల్లివిరిశాయని సీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు , కమీషనరేటులోని అన్ని విభాగాల పోలీసు అధికారులు , వివిధ కళాశాల విద్యార్థులు, క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి

– వెల్కమ్ బోర్డు నుండి రాందాస్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించిన
– బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు వాళ్దాస్ రాధా మల్లేష్ గౌడ్







**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 31**

భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాళ్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా మెదక్ వెల్కం బోర్డు నుండి రాందాస్ చౌరస్తా వరకు పాదయాత్ర నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్షులు వాళ్దాస్ రాధామల్లేష్ గౌడ్ మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ భారతదేశంలో చరిత్ర గల గొప్ప వ్యక్తులు ఎవరైతే ఉన్నారో వాళ్లను ఈ యొక్క ప్రజలకు ప్రపంచానికి తెలియజేయాలని ఒక గొప్ప ఉద్దేశంతోనీ ఇలాంటి కార్యక్రమాలు నరేంద్ర మోడీ ప్రపంచానికి ధీటుగా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం. ఆ కార్యక్రమాలలో కొన్ని మా వంతుగా మాకు పార్టీ కొన్ని కార్యక్రమాలు చెప్పడం జరిగింది. శు క్రవారం నాడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతినీ పురస్కరించుకొని మెదక్ పట్టణంలో వారికి ఘన నివాళులు అర్పిస్తూ వారి యొక్క ఆశయాలను ముందుకు తీసుకపోతు వారి ఆశయాలను కొనసాగించాలని కోరుకుంటూ గత తెలంగాణలో 13 నెలల తరువాత మనకు స్వతంత్రం వచ్చింది. అప్పుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆపరేషన్ పోలోను తీసుకొచ్చి ప్రజా కార్ల పైన యుద్ధం ప్రకటించి వారిని తెలంగాణ నుంచి తరిమి కొట్టి నిజమైన స్వతంత్రాన్ని 13 నెల తరువాత రావడం జరిగింది. భారత ప్రధానమంత్రి ఉక్కుమనిషి గురించి ప్రజలకు తెలియాలని ఈ కార్యక్రమం జరుపుకోవడం జరుగుతుంది.అందుకు గాను వారి విగ్రహాని నిర్మించుకోవడం మనకు సుస్థిదహకం అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఈర్ల రంజిత్ రెడ్డి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ రాగి రాములు సుభాస్ గౌడ్ జనగామ ప్రబారి నందా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ గౌడ్ రాజేందర్ జిల్లా కార్యదర్శి బాదే బాలరాజు మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎంఎల్ఎన్ రేడ్డి విజయ్ కుమార్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు సతీష్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ సంగీత జిల్లా నాయకులు శ్రీనివాస్ గౌడ్, లోకేష్ , ముక్క సుధాకర్, వేణు బి జె వైఎం అసెంబ్లీ కన్వీనర్ సాయి కంచం కుమార్ మండల అధ్యక్షులు బెండే వీణ, సంతోష్ చారి, నవీన్ గౌడ్, శ్రీనివాస్, చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శులు సంగసని రాజు శ్యామ్ భూషణం సాయి నరేందర్ సురేందర్ గౌడ్ కుమార్ నాయక్ పోచయ్య బిజెపి మెదక్ బిజెపి జిల్లా మండల సీనియర్ నాయకులు బూత్ అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలోని పలు మండలాలలో జరిగినటువంటి వివాహ మహోత్సవాలలో పాల్గొన్న

మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 31**







. మెదక్ జిల్లాలోని శుక్రవారం జరిగినటువంటి వివాహ మహోత్సవాలలో పాల్గొన్న మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూమెదక్ పట్టణంలోని హెచ్ కన్వెన్షనల్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు రోజా - కేశ వర్ధన్ రెడ్డి లను ఆశీర్వదించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ . కౌడిపల్లి మండలం రైలాపూర్ యాస్.యం నర్సింగ్ రావు గార్డెన్లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు ఆశీర్వదించారునర్సాపూర్ సాయి క్రిష్ణ గార్డెన్లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు మౌనిక - ప్రశాంత్ గౌడ్ ను ఆశీర్వదించిన అనంతరం. శామీర్ పేట్ స్వప్త కన్వెన్షనల్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులు సుప్రియ సుమంత్ ను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి శ్రీనివాస్ గుప్తా, దాడిగా నరేష్, సుధీర్ కుమార్ గౌడ్,నర్సింలు,ఆనంద్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొనారు.

## సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా





**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**

సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని పెద్ద చెల్మెడ కలాన్ గ్రామంలో శుక్రవారం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పి ఎ సి ఎస్) , నాఫెడ్ వారిచే మార్కెఫెడ్ ఆధ్వర్యం లో సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు .


ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ .. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మార్కెఫెడ్ ఆధ్వర్యం లో సోయాబిన్ రైతు సోదరులకు వ్యవసాయ శాఖ నిర్ణయించిన కనీస మద్దతు ధర 5328 రూపాయల ను కల్పించాలనే ప్రధాన లక్ష్యం తో సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు . రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నామన్నారు .

అనంతరం , సోయాబిన్ కొనుగోలు కేంద్రం పక్కన ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం లోని విద్యార్థులతో మాట్లాడారు. సమస్యలను అడిగితెలుసుకున్నారు .

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ అంజయ్య , మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి , వైస్ చైర్మన్ వినయ్ , సీనియర్ నేతలు రాంరెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు సతీష్ , మాజి జడ్పీ టి సి అసద్ పటేల్ లు పాల్గోన్నారు .

## పదవీ విరమణ చేసిన హెడ్ కానిస్టేబుల్ సైదోద్దీన్ కు ఘన వీడ్కోలు పలికిన

– జిల్లా అదనపు ఎస్పీ మహేందర్



**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట ప్రతినిధి అక్టోబర్ 31**

మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో, శుక్రవారం నాడు పదవీ విరమణ పొందిన హెడ్ కానిస్టేబుల్ ఎండీ. సైదోద్దీన్ కు ఘనంగా వీడ్కోలు కార్యక్రమంనిర్వహించబడింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు ఎస్పీ శ్రీ ఎస్. మహేందర్, సైదోద్దీన్ శాలువాతో సత్కరించి, సన్మాన పత్రం మరియు మెమెంటో అందజేశారు.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ ఎస్. మహేందర్ మాట్లాడుతూ, “పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం అంకితభావంతో, నిబద్ధతతో సేవలందించిన హెడ్ కానిస్టేబుల్ శ్రీ ఎండీ. సైదోద్దీన్ అందరి మన్ననలను పొందారు. విధి నిర్వర్తనలో నిజాయితీగా, క్రమశిక్షణతో పనిచేయడం ద్వారా సహచరులకు ఆదర్శంగా నిలిచారు అని అభినందించారు.ఆయన మాట్లాడుతూ, పోలీసు ఉద్యోగం ఒక సేవామార్గం. విధి నిర్వర్తనలో పగలనక రాత్రనక, పండుగల సమయంలో కూడా కుటుంబ సభ్యులను దూరంగా ఉంచి సమాజ రక్షణ కోసం పనిచేయడం ఒక గొప్ప త్యాగం. పదవీ విరమణ అనేది వృత్తి నుంచి మాత్రమే, కానీ వ్యక్తిత్వం నుంచి కాదు. రిటైర్ అయిన తర్వాత కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవితాన్ని గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూన్నని తెలిపారు.ఈ కార్యక్రమం లో ఏఆర్ డియస్పి శ్రీ. రంగా నాయక్ మరియు ఆర్ ఐ రామకృష్ణ ఆర్ ఎసై లు భవాని కుమార్ , మహిపాల్ , సుభాష్ , హరీష్ రెడ్డి సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## భారత రత్న ఇందిరా గాంధీకి నివాళులు అర్పించిన మంత్రి

**తెలుగు వెలుగు, సంగారెడ్డి ప్రతినిధి:**



సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలంలోని పెద్ద చెల్మడాలో మాజీ ప్రధాని, ఉక్కు మహిళ, భారత రత్న ఇందిరా గాంధీ వర్ధంతి సంధర్భంగా తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆమె చిత్రపటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంజయ్య , మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి, సీనియర్ నాయకులు రాంరెడ్డి, సతీష్ , అసద్ పటేల్ తదితరులు పాల్గోన్నారు.

తెలుగు-వెలుగు
శనివారం నవంబర్ 01 2025

# ఉక్కుమనిషికి నివాళు లర్పించిన బిజెపి నాయకులు.



**తెలుగు వెలుగు ప్రతిదీ కరీంనగర్ అక్టోబర్ 31**
భారతదేశ మొట్టమొదటి ఉప ప్రధాని, హెూంశాఖ మాత్యులు ఉక్కుమనిషి సర్దార్ వల్లభ భాయ్ పటేల్ 150 వ జయంతి సందర్భంగా 57వ డివిజన్ 370 బూత్ కేంద్రంలో భూత్ అధ్యక్షులు ఈరెడ్డి తిరుమల్ రెడ్డి ఆధ్వర్యంలో పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది,
ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండ రమణారెడ్డి ,నరహరి లక్ష్మారెడ్డి ,కార్యదర్శి సోమశేఖర్, 369బూత్ అధ్యక్షులు ఓదెల చందర్, 371 భూత్ అధ్యక్షులు అబ్బిడి మాధవరెడ్డి, 362 బూత్ అధ్యక్షులు శీతాలరమేష్ చంద్ర,కే ,దివాకర్ రెడ్డి ,రామచంద్రం, ఈ, చంద్రశేఖర్ రెడ్డి, అలువాల ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తి ఇచ్చు సందర్భంలో పటేల్ తీవ్రంగా వ్యతిరేకించారనీ,నిజాం నవాబ్ తన సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయని సందర్భంలో సైనిక చర్య ద్వారా నిజాం సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేశారని పేర్కొన్నారు.

# వివాహ వేడుకల్లో పాల్గొన్న ప్రముఖ న్యాయవాది. బెజ్జకి శ్రీకాంత్

**తెలుగు వెలుగు కరీంనగర్ అక్టోబర్ 31**
ప్రముఖ న్యాయవాది, హిందూ వాహిని జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శ్రీకాంత్ కరీంనగర్ పట్టణంలోని వివిధ ఫంక్షన్ హాల్లో జరిగిన వివాహ వేడుకల్లో ప్రత్యేకంగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు .సాంప్రదాయ గార్డెన్స్ లో జరిగిన సౌమ్య అజయ్ కుమార్ దంపతుల వివాహానికి హాజరైన శ్రీకాంత్ వారి దాంపత్య జీవితం ఆనందంతో నిండాలని కోరుకున్నారు .అలాగే వసుధ గార్డెన్స్ లో జరిగిన ప్రణయ్ సౌమిక వివాహంలో కూడా పాల్గొని నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు .తదుపరి దేవి గార్డెన్స్ లో జరిగిన హరీష్ ప్రవళిక వివాహ వేడుకలో పాల్గొని వారి జీవితం సౌఖ్య సౌభాగ్యాలతో నిండాలని ఆకాంక్షించారు .ఈ కార్యక్రమంలో బెజ్జంకి శ్రీకాంత్ తో పాటు యువ నాయకుడు జూపల్లి ధీరజ్, వడ్ల తేజ ,నల్లూరి సాయి ,రవితేజ ,ఉమేష్ ,అఖిల్ ,మహేష్ ,ప్రేమ్ ,రాము ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని కల్పించండి

– వేములవాడ కాంగ్రెస్ నాయకుల ఇంటింటి ప్రచారం



**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో కల్పించాలని శు క్రవారం వేములవాడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ఆధ్వర్యంలో నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకుడు, విద్యావంతుడు స్థానికుడు నవీన్ యాదవ్ ను గెలిపిస్తే, జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ అంతా నవీన్ యాదవ్ కు అండగా ఉంటుందని, జూబ్లీహిల్స్ అభివృద్ధి కావాలంటే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కూరగాయల కొమరయ్య, బిసి సెల్ నియోజకవర్గం ఇంచార్జ్ అంబటి చంద్రశేఖర్ యాదవ్, మైనార్టీ నాయకులు అక్రమ్ తదితరులు ఉన్నారు.

# చంద్రశేఖర్ కుటుంబానికి వాటర్ ప్లాంట్ యూనియన్ అండ!



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట అక్టోబర్ 31**
ఇటీవల మరణించిన సాహితీ వాటర్ ప్లాంట్ చంద్రశేఖర్ కుటుంబానికి జమ్మికుంట టౌన్ వాటర్ ప్లాంట్ యూనియన్ సభ్యులు అండగా నిలిచారు.
యూనియన్ సభ్యులు చంద్రశేఖర్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా, మానవతా దృక్పథంతో యూనియన్ తరఫున – 11,500/- (పదకొండు వేల ఐదు వందల రూపాయలు) ఆర్థిక సహాయాన్ని వారికి అందజేశారు.
ఈ పరామర్శ కార్యక్రమంలో యూనియన్ సభ్యులు నరేష్, సంతోష్, శ్రీను, ప్రసాద్, చందు, సంపత్, సంతోష్, రాజు,రాజేంద్రప్రసాద్,రాజేశ్వర్, శ్రీకాంత్,శ్రీనాథ్,ఐలయ్య తదితరులు పాల్గొన్నారు. కష్టకాలంలో తమ సహోద్యోగి కుటుంబానికి అండగా నిలవడంలో యూనియన్ సభ్యులు తమ ఐకమత్యాన్ని చాటుకున్నారు.

# పోలీస్ అమరవీరుల వారోత్సవాల ముగింపు దుర్గామాత

– సేవాసమితిఅన్నదానంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి







**తెలుగు వెలుగు ప్రతినిధి వీణవంక అక్టోబర్ 31**
కరీంనగర్ జిల్లా, వీణవంక మండలం, మల్లారెడ్డిపల్లి గ్రామంలో గల పెద్దమ్మ తల్లి దేవా లయంలో గత 37 శుక్రవారాలుగా జరుగుతున్న అన్నప్రసాద వితరణ కార్యక్రమం. తేది:31-10-2025 శుక్రవారం రోజున పోలీస్ అమరవీరుల వారోత్సవాల ముగింపు సందర్భంగా అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారి ఆధ్వర్యంలో దుర్గామాత సేవాసమితి వారు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వీణవంక ఎస్ ఐ ఆవుల తిరుపతి భక్తులకు భోజనాలు వడ్డించి, పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా ఈ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని తెలియజేస్తూ,
అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వారు ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారని సభ్యులందరినీ మరియు దుర్గా మాత సేవా సమితి వారికి అభినందనలు తెలియజేశారు.
ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్%d%అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్ మాట్లాడుతూ మొదటిసారిగా పెద్దమ్మ తల్లి దేవాలయాన్ని సందర్శించిన ఎస్ఐ కి అమ్మవారి ఫోటోను బహుకరించి ,శాలువాతో సత్కరించినారు.
ఇక్కడ స్వయంభు వెలసిన
శ్రీ పెద్దమ్మ తల్లి భక్తుల కోరిన కోరికలు తీర్చే ఇలవేల్పుగా కొలువబడుతుందని, ఈ ఆలయ ఆవరణలో ఎలాంటి పేపర్ ప్లేట్లు గాని, ప్లాస్టిక్ గ్లాసులు గాని, వాడకుండా మోదుగాకులలో భోజనాలు వడ్డిస్తు, పర్యావరణాన్ని రక్షిస్తున్నామని తెలియజేసినారు. అనంతరం రాత్రి 8 గంటల నుండి 10 గంటల వరకు గణేష్ కళాబృందం వారి చే భజన కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు.
ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లారెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు కొలిపాక రామస్వామి,మాజీ సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి,గణేష్ కళా బృందం అధ్యక్షుడు గోనెల పెద్దన్న,
అమ్మ ఫౌండేషన్ సభ్యులు,
బండారి సందీప్,
మేకల కొమాల్ రెడ్డి,
పల్లెర్ల కిరణ్,
కర్రె వెంకట నర్సయ్య,
గోనెల మొండయ్య,
గోనెల అఖిల్ , గంధంసుమన్,రాయణవేణి చిన్న అనిల్,కర్రెస్వామి,రాయణవేణి రాజు,దూలం కనుకయ్య మరియు భగవత్ బంధువులు,భక్తులు పాల్గొన్నారు.

# అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో సభ్యులు తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోండి . సుడా చైర్మన్



**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 31**
సహకార రంగంలో కరీంనగర్ జిల్లా కు ఒక చరిత్ర ఉందని సహకార అర్బన్ బ్యాంక్ ను కూడా ఆ దిశగా నడిపించడానికి ఒక మంచి పాలక వర్గాన్ని ఎన్నుకోవాలని దానికి ప్రభుత్వపరంగా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి అన్నారు.ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 92 కోట్ల పైచిలుకు డిపాజిట్లతో దాదాపు 50 కోట్ల లోన్లతో నడుస్తున్న అర్బన్ బ్యాంకుకు గత ఎనిమిది సంవత్సరాలుగా పాలకవర్గం లేకపోవడానికి ఆనాటి బిఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికలు జరిపి బ్యాంక్ అభివృద్ధికి కృషి చేయాలని అడ్డంకులన్నీ తొలగించి ఎన్నికలకు పోవడం జరిగిందని అన్నారు.ఎన్నికల్లో ఎక్కువ మంది అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీ చేస్తున్నందున ప్యానల్ ప్రకటించలేదని సభ్యులు ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకుని మంచి పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని కోరారు.రాబోయే రోజుల్లో ఇంకా డిపాజిట్లు పెరిగేవిధంగా ఖాతా దారుల్లో విశ్వాసం నింపే విధంగా పనిచేసే పాలకవర్గాన్ని ఎన్నుకోవాలని అనుభవమున్న కాంగ్రెస్ నాయకులు పోటీలో ఉన్నారని గెలిచిన పాలకవర్గానికి ప్రభుత్వం నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.అర్బన్ బ్యాంక్ ఎంతోమంది ఖాతాదారులకు సేవలు అందించడమే కాకుండా లోన్ల ద్వారా మధ్యతరగతి కుటుంబాలను ఆదుకునేందుకు ఉపయోగపడుతుందని ఇప్పుడున్న 9 వేల మంది సభ్యులు పది కిలోమీటర్ల పరిధిలో గుర్తింపు కార్డు సమర్పించిన వారేనని వారందరూ ఎక్కువ సంఖ్యలో ఓటు హక్కు వినియోగించుకోవాలని నరేందర్ రెడ్డి కోరారు.ఈ విలేఖరుల సమావేశంలో చర్ల పద్మ,దండి రవీందర్,బొబ్బిలి విక్టర్,ఎండి చంద్,షబానా మహమ్మద్, జ్యోతిరెడ్డి,హసీనా,అస్థాపురం రమేష్,శిల్ప తదితరులు పాల్గొన్నారు

# దేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

– సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యం
– పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని అక్టోబర్ 31:**
జాతీయ ఐక్యత దినోత్సవం "రన్ ఫర్ యూనిటీలో" భాగంగా దేశ ఐక్యత సమగ్రత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, అలాగే ప్రజలందరూ ఐక్యతగా, బంధు భావన కలిగి ఉండాలని, ప్రజల్లో జాతీయ ఐక్యత, సామరస్యం, దేశభక్తి, సమైక్యతా భావం పట్ల అవగాహన కల్పించడమే లక్ష్యమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అన్నారు. భారత ఐక్యతా స్ఫూర్తికి ప్రతీక అయిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి, రామగుండం సిఐ ప్రవీణ్ కుమార్ గారి ఆధ్వర్యంలో జాతీయ ఐక్యత దినోత్సవ పరుగు రన్ ఫర్ యూనిటీ నిర్వహించారు. ముందుగా జాతీయ ఐక్యతా ప్రతిజ్ఞ చేశారు. అనంతరం పరుగు కార్యక్రమాన్ని పోలీస్ కమిషనర్ జెండా ఊపి ప్రారంభించారు. రామగుండంపోలీస్ కమీషనరేట్ నుండి రామగుండం మున్సిపల్ టీ జంక్షన్ వరకు తిరిగి రామగుండంపోలీస్ కమిషనరేట్ గ్రౌండ్ వరకు పరుగు కొనసాగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సర్దార్ పటేల్ సేవలు, దేశాన్ని ఏక్త బంధంతో కట్టిపడేసిన ఆయన నాయకత్వం ప్రతి ఒక్కరికీ ప్రేరణ అని మనమందరం ఐక్యతతో, స్ఫూర్తితో ముందుకు సాగితేనే దేశ అభివృద్ధి మరింత సాధిస్తుందని అన్నారు. రజాకార్లను విడిపించి తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఏకం చేసిన స్వేచ్ఛ వాయువులు పీల్చుకునేల కృషి చేసిన సర్దార్ వల్లభాయ్ పటేల్ కు రుణపడి ఉండాలని సినీ నటులు సాగర్ అన్నారు. పటేల్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కలిసి కట్టుగా ముందుకు వెళ్లాలని, అందుకు పోలీసుల సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని సిపి అంబర్ కిషోర్ ఝా తెలిపారు. యువత, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది అందరూ అధిక సంఖ్యలో పాల్గొన్న ఈ కార్యక్రమం ద్వారా దేశభక్తి, సమైక్యతా భావం ప్రతి ఒక్కరికి చేరేలా తమ వంతు సహకారం అందించాలి అన్నారు. కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ ఎం.రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్, రామగుండం ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రాజేశ్వర్ రావు, ఆర్ ఐ లు దామోదర్, శ్రీనివాస్, వామన మూర్తి, శేఖర్, మల్లేశం, సంపత్, సినీ నటుడు సాగర్, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా

-పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలని సి సి ఐ అధికారులను కోరారు
-దళారులను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి





**తెలుగు వెలుగు అందోల్, ప్రతినిధి:**
సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మేలసంగం లోని కాటన్ మిల్లులో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సి సి ఐ) ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తో కలిసి ప్రారంభించారు
ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ .. పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని సి సి ఐ ఆధ్వర్యం లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు . రైతులకు కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) ను కల్పించాలని సి సి ఐ అధికారులను మంత్రి కోరారు. దళారులను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా సదాశివ పేట , రాయికోడ్ , నారాయణ ఖేడ్ , జోగిపేట , వట్పల్లి మండలాల పత్తి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు.పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలని మంత్రి అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా రైతులకు జొన్న విత్తనాలను ఉచితంగా పంపిణీ చేశారు అనంతరం సి సి ఐ అధికారులు మాట్లాడుతూ పత్తి కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) కోసం 'కపాస్ కిసాన్ 'మొబైల్ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని కోరారు . గత వర్షాకాలం (2024–25) లో 3 లక్షల 80 వేల క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసి రైతులకు 280 కోట్ల రూపాయలను చెల్లించామని సి సి ఐ అధికారులు మంత్రి దామోదర్ రాజనర్సింహా కు వివరించారు .ఈ కార్యక్రమం లో సి సి ఐ సీనియర్ కమర్షియల్ ఆఫీసర్ వరుణ్ , జిల్లా వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు .

తెలుగు-వెలుగు

శనివారం నవంబర్ 01 2025

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచండి..

- మిషన్ భగీరథ మంచినీటి పంపిణీ వ్యవస్థలో ఆటంకాలు తొలగించండి.
- త్వరలో తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన..
- పటాన్చెరు, గుమ్మడిదల మండలాల పరిధిలోని గ్రామపంచాయతీలలో నూతన అభివృద్ధి పనులకు ప్రణాళిక..
- సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.
- పటాన్చెరు నియోజకవర్గ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు..
- బుధవారం పటాన్చెరు డివిజన్ పరిధిలోని క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో పలు అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

**తెలుగు వెలుగు అక్టోబర్ 31.**

పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాకి చెరువు, బండ్లగూడ పరిధిలోని దోషం చెరువులలోకి మురుగనీరు చేరకుండా చేపడుతున్న ప్రత్యేక పైప్ లైన్ పనుల పురోగతిపై చర్చించారు. క్షేత్రస్థాయిలో పైపులైన్ నిర్మాణ పనులు నెమ్మదిగా కొనసాగుతున్నాయని.. త్వరితగతిన పూర్తిచేసేలా సంబంధిత కాంట్రాక్ట్ ఏజెన్సీలను ఆదేశించాలని జిహెచ్ఎంసి ఇరిగేషన్ విభాగం ఈఈ మల్లేష్ ను ఆదేశించారు. పటాన్చెరు సాకి చెరువు, రామచంద్రాపురం రాయసముద్రం చెరువుల సుందరీకరణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించారు. నిధుల అంశంలో ఇబ్బందులు తలెత్తితే తన దృష్టికి తీసుకొని రావాలని.. ఉన్నతాధికారులతో చర్చించి నిధులు మంజూరు చేయిస్తానని అధికారులకు సూచించారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని పోచారం రెవిన్యూ పరిధిలో పాలిటెక్నిక్ కళాశాల, యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ భవనాలకు త్వరలోనే భూమి కేటాయిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయబోతుందని తెలిపారు. భవనాల నిర్మాణాలకు సైతం నిధులు కొరత లేకుండా చూస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో మిషన్ భగీరథ ద్వారా అందిస్తున్న మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తుతున్నాయని..ప్రజల నుండి ఫిర్యాదులు అందుతున్నాయని సంబంధిత అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. జాతీయ రహదారి విభాగం అధికారులతో సమన్వయం చేసుకుంటూ మంచినీటి పంపిణీ అంశంలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ ఎస్ ఈ రఘువీర్ ను ఆదేశించారు. పరిశ్రమలకు మంచినీరు అందించడం ఎంత ముఖ్యమో.. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మంచినీటి అందించడం అంతకంటే ప్రాధాన్యత అంశమని తెలిపారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఏర్పాటు అవుతున్న కాలనీలకు సైతం మంచినీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మంచినీటి పంపిణీ అంశంలో అలసత్వం వహిస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అధికారులను హెచ్చరించారు. వచ్చేనెల 10వ తేదీ లోపు పంపిణీ అంశంలో గల ఇబ్బందులు పూర్తిస్థాయిలో తొలగిస్తామని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ కు తెలిపారు. డిసెంబర్ నెల నుండి సింగూర్ డ్యాం మరమ్మత్తులు చేపడుతున్న సందర్భంగా సంవత్సరం పాటు మంచినీటి పంపిణీ ఆపివేయడం జరుగుతుందని సంబంధిత అధికారులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. సింగూరు ద్వారా పంపిణీ జరుగుతున్న గ్రామాలు, పట్టణాలు, డివిజన్ల పరిధిలో మంచినీటి ఇబ్బందులు తలెత్తకుండా కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా అందించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. త్వరలోనే సంబంధిత ఉన్నత అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పటాన్చెరు మండల పరిధిలోని భానూరు, క్యాసారం, నందిగామ, గుమ్మడిదల మండల పరిధిలోని అనంతారం, కానుకుంట, కొత్తపల్లి, మంబాపూర్, నాగిరెడ్డిగూడెం, నల్లవల్లి, రామిరెడ్డి బావి, వీరారెడ్డిపల్లి, తదితర గ్రామాల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులను సంబంధిత ఎంపీడీవోలు, కార్యదర్శులతో చర్చించారు. గ్రామ పంచాయతీల పరిధిలో నిధులు కొరత మూలంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని సంబంధిత కార్యదర్శులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రభుత్వం అందించే



నిధులతోపాటు సి ఎస్ ఆర్ నిధులను అభివృద్ధి పనులకు కేటాయించనున్నట్లు తెలిపారు. ఎస్సీ సబ్ ప్లాన్ ద్వారా మంజూరైన నిధులను పూర్తిస్థాయిలో సద్వినియోగం చేయాలని కోరారు. గుమ్మడిదల నుండి కానుకుంట మీదుగా నూతనకల్ వరకు రహదారి నిర్మాణ పనులను అతి త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. నూతన అభివృద్ధి పనులకు సంబంధించి పూర్తిస్థాయి నివేదికలు సిద్ధం చేయాలని.. ప్రభుత్వంతో చర్చించి నిధులు కేటాయిస్తానని తెలిపారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కర్దనూరు, ఘనాపూర్, వెలిమెల, కొల్లూరు, తెల్లాపూర్, ఉస్మాన్ నగర్ పరిధిలో 6 కోట్ల 80 లక్ష%ౌ%రూపాయలతో చేపట్టబోయే అభివృద్ధి పనులకు వచ్చే వారంలో శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో విలీనమైన గ్రామాలలో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. అభివృద్ధి పనుల్లో లసత్వం వహించవద్దని.. నిర్దేశించిన గడువులోగా పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ఈ సమావేశంలో అమీన్పూర్ మాజీ జడ్పిటిసి సుధాకర్ రెడ్డి, అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, పటాన్చెరు ఎమ్మార్వో రంగారావు, పటాన్చెరు ఎంపీడీవో యాదగిరి, గుమ్మడిదల ఎంపీడీవో ఉమాదేవి, తెల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ అజయ్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ విజయ లక్ష్మి, డీఈలు హరీష్, శ్రీనివాస్, ఏఈ మౌనిక, గ్రామపంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా సిద్దం.ఉజ్వల్ రెడ్డి జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు అక్టోబర్ 31**



జహీరాబాద్ : కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ.నాగిరెడ్డి ఆధ్వర్యంలో గురువారం జహీరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు,ప్రజలకు పండ్లు, బ్రెడ్ పాకెట్ లు పంపిణీ చేశారు.వారు మాట్లాడుతూ డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,నిరంతరం ప్రజా జీవితంలో ఉండాలని వారు అన్నారు.ఈకార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు రాజశేఖర్,సీనియర్ నాయకులు జాఫర్,మోతిరాం నాయక్,జహంగీర్,రాములు నేత,యూనూస్ మరియు జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ,జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ ఆయా మండలాల అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్,సునీల్,సుభాష్ యాదవ్,రాఘవేందర్ మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లా.ప్రతాప్ రెడ్డి,రాజు నాయక్,మల్లికార్జున్,జహీర్ అరబ్బీ,అక్రమ్,అయ్యూబ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## విజిలెన్స్ దాడుల పేరిట కళాశాల యాజమాన్యాలను భయపడితే చూస్తూ ఊరుకోం

- బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్ నాయక్..

**తెలుగు వెలుగుఅక్టోబర్ 31.**

సంగారెడ్డి లోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో బి ఆర్ ఎస్ వి జిల్లా కోఆర్డినేటర్ రాజేందర్ నాయక్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ డబ్బులను విడుదల చేయకుండా బడుగు బలహీన వర్గాల విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాం. బకాయిలను విడుదల చేయకుండా యాజమాన్యాలను భయపెట్టాలని ధోరణితో కళాశాలల పైన విజిలెన్స్ దాడులు చేయించాలని అట్టి దాడులతో బకాయిలను ఎగ్గొట్టాలని చూసే ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అట్టి ఆలోచనను విరమించుకోవాలని హెచ్చరిస్తావున్నాం. పెండింగ్లో ఉన్న బకాయిలను బేసరుతగా విడుదల చేసి తదనంతరం విజిలెన్స్ దాడులు చేస్తే మాకు ఎటువంటి అభ్యంతరం లేదని అలా కాదని యాజమాన్యాలను భయపెట్టాలనే ధోరణితో బకాయిలను ఎగ్గొట్టాలని ఆలోచనలతో ఈ విజిలెన్స్ దాడులను చేయిస్తే కచ్చితంగా అడ్డుకొని తీరుతామని హెచ్చరించారు.. విద్యాశాఖ పై ఇప్పటివరకు ఒక్కసారి కూడా సమీక్ష చేయని ఈ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి అయినటువంటి రేవంత్ రెడ్డి గారికి విద్యార్థుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని, మంత్రుల మధ్య అయ్యే కొట్లాటలో మధ్యవర్తిగా



ఉండి సయోధ్య కుదురుచే నువ్వు కళాశాల యాజమాన్యాలు ప్రభుత్వంతో జరిపే చర్యల్లో ఒక్కసారి కూడా విద్యాశాఖ మంత్రిగా యాజమాన్యాలను ముంగట కూచోపెట్టుకొని చర్చలు చేసిన సందర్భం లేదు, కానీ విజిలెన్స్ దాడులు కళాశాల పైన చేయాలనే ధోరణి మాత్రం అవలంబిస్తున్నారు . ఇది మీకు శాస్త్రి కాదు.వెంటనే విజిలెన్స్ దాడులను ఆపి పెండింగ్లో ఉన్న బకాయిలను విడుదల చేసి విద్యార్థుల జీవితాలను ఆదుకొని యాజమాన్యాలుకు సహకరించాలని, తర్వాత విజిలెన్స్ దాడులు చేయించుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ వి సంగారెడ్డి పట్టణ నాయకులు అఖిల్, అశోక్, రాజు నాయక్, మోను సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి వేడుకలలో పాల్గొన్న మాదిరి ప్రిథ్వీరాజ్

**తెలుగు వెలుగుఅక్టోబర్ 31. గజేందర్ రిపోర్టర్.**



పటాన్చెరు పట్టణంలోని ట్రయాంగిల్ సర్కిల్ వద్ద, యువజన వికాస్ సమితి అధ్యక్షుడు శ్రీ విజయ్ గారి ఆధ్వర్యంలో భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన దేశ ఐక్యదారుడైన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 150వ జయంతి వేడుకలలో ముఖ్యఅతిథిగా హాజరైన మాదిరి పృథ్వీరాజ్ . సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి విగ్రహానికి పూలమాల అర్పించి, ఆయన దేశ నిర్మాణంలో చేసిన విశిష్ట సేవలను స్మరించారు. దేశ ఐక్యతకు స్ఫూర్తినిచ్చిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి ఆత్మస్ఫూర్తి ప్రతి భారతీయునిలో చిరస్మరణీయంగా నిలిచిపోవాలి అని ప్రిథ్వీరాజ్ . ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ గారు, రుద్రారం శంకర్ గారు, విజయ్ ., జేఏసీ చైర్మన్ అశోక్ .బిఎస్పి శంకర్ . అంజి బాబు ., %వీణ=% యువసేన సభ్యులు మరియు యువజన వికాస సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం..

- పదవి విరమణ పొందుతున్న ఎస్ఐ.వెంకట్ రెడ్డికి ఘనంగా వీడ్కోలు పలికిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్

**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగుఅక్టోబర్ 31. జిల్లా స్టాఫ్ రిపోర్టర్.**



వెంకట్ రెడ్డి ఎస్ఐ పదవి విరమణ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. వెంకట్ రెడ్డి ఎస్ఐ - 1984 లో పోలీస్ కానిస్టేబుల్స్ గా జిల్లా పోలీసు శాఖలో నియామకమై గడిచిన 42 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్ లలో సాధారణ విధులను నిర్వహిస్తూ, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో సైతం సమర్ధవంతంగా విధులను నిర్వహించడం జరిగిందని, తనకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ సర్వీస్ మొత్తంలో ఏ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతులు పొందుతూ.. సబ్-ఇన్స్పెక్టర్స్ గా పదోన్నతి పొందారు అన్నారు.

వెంకట్ రెడ్డి పోలీసు శాఖకు అందించిన సేవలు మారువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామని, రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున అతనికి, అతని కుటుంబాలకు ఎల్లవేళలా సహాయ, సహకారం అందింస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ రఘునందన్ రావ్, అడ్మినిస్ట్రేటివ్ అధికారి ఇ.కళ్యాణి, ఆఫీస్ ఇన్స్పెక్టర్స్ కిరణ్ కుమార్, నాగేశ్వర్ రావ్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, ఆర్.ఐ. రామారావ్, డానియెల్, మరియు రిటైర్డ్ అవుతున్న వెంకట్ రెడ్డి ఎస్ఐ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటి లో పాల్గొన్న సీఐ

**ఝరాసంగం ప్రతినిధి తెలుగు వెలుగు అక్టోబర్ 31**

భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు, భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రి మరియు హోం మంత్రి. ఆయన “భారతదేశపు ఉక్కు మనిషి” సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి రాష్ట్రీయ ఏక్త దివాస్ సందర్భంగా ఝూర సంఘం మండల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటి సందర్భంగా మండల కేంద్రం పోలీస్ స్టేషన్ నుండి కుప్పనగర్ వైపు 2కె రన్ యూనిటీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో సిఐ సైదా నాయక్. ఎస్సై క్రాంతి పటేల్. మరియు.పోలీస్ సిబ్బంది తో కలిసి భారీ ర్యాలీని నిర్వహించడం జరిగింది. ఈ ప్రోగ్రాంలోవిద్యార్థులు విద్యార్థినిలు . భారీగా తరలివచ్చి రన్వే ప్రోగ్రాంను. పోలీస్ సిబ్బంది. విద్యార్థిని విద్యార్థులు.తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు



## ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన

**- రైతులకు అవగాహన కల్పించిన అధికారులు**

**తెలుగు వెలుగుఅక్టోబర్ 31.**
రైతుల భవిష్యత్,ఆర్థిక వనరు ఆయిల్‌పామ్ పంట సాగు అని ఉద్యానవన శాఖ అధికారి పండరి అన్నారు. శుక్రవారం మొగుడంపల్లి మండలంలోని గోడిగార్ పల్లి గ్రామంలో మండల వ్యవసాయ అధికారి



హస్మోద్దీన్ ఆధ్వర్యంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతు ఏ పంట సాగు చేసిన పెట్టుబడి భారం అధికం అవుతుందని, ఆయిల్‌పామ్ సాగుతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం పొందవచ్చిని సూచించారు.ఆయిల్‌పామ్ పంట సాగుకై ప్రభుత్వాలు రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ సరస్వతి, గోద్రెజ్ సంస్థకు చెందిన అధికారి ఈశ్వర్ రెడ్డి, రైతులుపాల్గొన్నారు.

## విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రజా బాట కార్యక్రమం

**తెలుగు వెలుగు అక్టోబర్ 31**
ఝరాసంఘం మండల కేంద్రంలో విద్యుత్ అధికారులు ప్రజా బాట కార్యక్రమం నిర్వహించారు ఏ డి ఈ రజినీకాంత్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి విద్యుత్ సరఫరా మరియు సమస్యలపై అడిగి తెలుసుకున్నారు కొన్నిచోట్ల లో ఓల్టేజి మరియు ధ్వంసమైన డ్యామేజ్ స్తంభాలు తమ దృష్టికి వచ్చి అని వాటి సమస్యను



త్వరలోనే పరిష్కరిస్తామని కార్యక్రమంలో తెలియజేయడం జరిగింది కార్యక్రమంలో ఏఈ సరళ లైన్ ఇన్స్పెక్టర్ షాదుల్ల లైన్మెన్ రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు

## 2k రన్ యూనిటి లో పాల్గొన్న సీఐ

**తెలుగు వెలుగు .అక్టోబర్ 31**



భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు, భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రి మరియు హెూం మంత్రి. ఆయన "భారతదేశపు ఉక్కు మనిషి" సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి రాష్ట్రీయ ఏక్త దివాస్ సందర్భంగా ఝర సంఘం మండల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటి సందర్భంగా మండల కేంద్రం పోలీస్ స్టేషన్ నుండి కుప్పనగర్ వైపు 2కె రన్ యూనిటీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో అద్నూర్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు పోలీస్ సిబ్బంది మరియు విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని చేశారు

## 2కె రన్ యూనిటి లో పాల్గొన్న స్ ఐ

**తెలుగు వెలుగు అక్టోబర్ 31**
భారతీయ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజనీతిజ్ఞుడు, భారతదేశ మొదటి ఉప ప్రధానమంత్రి మరియు హెూం మంత్రి. ఆయన "భారతదేశపు ఉక్కు మనిషి" సర్దార్ వల్లభాయ్ పటేల్ ఆయన ఆయన స్మృతికి గుర్తుగా గుజరాత్‌లో ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన విగ్రహం, "ఐక్యతా విగ్రహం"



నిర్మించబడింది. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ జయంతి రాష్ట్రీయ ఏక్త దివాస్ సందర్భంగా మునిపల్లి మండల పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో2కె రన్ ఫర్ యూనిటి సందర్భంగా మండల నిగంపల్లి గురుకుల పాఠశాల లో పోలీస్ 2కె రన్ యూనిటీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో %ంఱ% రాజేశ్ నాయక్ పోలీస్ సిబ్బంది మరియుమండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడు బురకల రాజు గోపులారం అంబేద్కర్ యూత్ సభ్యులు విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు భారీ సంఖ్యలో పాల్గొని చేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్

**తెలుగు వెలుగు అక్టోబర్ 31**
జహీరాబాద్ నియోజక వర్గం ఝరసంగం మండల కేంద్రంలో జరిగిన వివిధ శుభకార్యలు,మరియు వివాహాది శుభకార్యాల్లో పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించిన జహీరాబాద్



ఎంపీ సురేష్ శెట్కర్ గారు.ఇట్టి కార్యక్రమంలో మండల అధ్యక్షులు హన్మంత్ రావు పాటిల్,%ూమీ×ఱజ% మాజీ చైర్మెన్ తన్వీర్ , మాజీ ఎంపీటీసీ శంకర్ పాటిల్ నాయకులు మల్లన్న పాటిల్,భాస్కర్ రెడ్డి, సంగ్రామ్ పాటిల్,మరియు విష్ణువర్ధన్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

# భారత మాజీ ప్రధాని ఇందిరా ప్రియదర్శిని గాంధీ వర్ధంతిని ఘనంగా జరుపుకున్న జహీరాబాద్ నాయకులు

**తెలుగు వెలుగు అక్టోబర్ 31**
నేడు భారత మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా ప్రియదర్శిని గాంధీ 41 వ వర్ధంతిని పురస్కరించుకొని జహీరాబాద్ లో గల స్వర్గీయ ఇందిరా ప్రియదర్శిని గాంధీ విగ్రహానికి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించిన పి. రాములు నేత జాగో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు , కార్యక్రమానికి ఉద్దేశించి పి. రాములు నేత మాట్లాడుతూ స్వర్గీయ ఇందిరా ప్రియదర్శిని గాంధీ భారతదేశ నిరుపేదలైన అట్టడుగు వర్గాల మనసును దోచిన మహనీయురాలు గరీబి హటావో నినాదంతో తను భారత ప్రధానిగా ఉన్న రోజుల్లో సీలింగ్ యాక్ట్ ను తీసుకువచ్చి భారతదేశంలో ఉన్న నిరుపేదలకు భూ పంపిణీ చేసిన ఘనత భారత మాజీ ప్రధానిస్వర్గీయ ఇందిరా ప్రియదర్శిని గాంధీ గారిదని దీని మూలంగా దేశంలో ఉన్న నిరుపేదలంతా కూడా స్వర్గీయ ఇందిరా ప్రియదర్శిని గాంధీ వెనకాల అనేక రోజులపాటు తను బతికున్నంత కాలం భారతదేశ పేద ప్రజలు తనకు పట్టం కడుతూ అఖండ విజయాన్ని చేకూర్చి భారతదేశ ప్రధానిగా అనేకసార్లు నిలబెట్టిన ఘనత భారతీయ నిరుపేదలదని అన్నారు ,ఆ మహనీయురాలికి నివాళులు అర్పించడం తమ భాగ్యమని తెలియజేశారు, కార్యక్రమంలో జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కండెం నర్సింలు, జహీరాబాద్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మొహమ్మద్ కాజ మియా ,జహీరాబాద్ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు మోతిరాం రాథోడ్,



రాజశేఖర్, కే.సుజాత, మహమ్మద్ జాంగిర్, మహమ్మద్ యూనుస్ , కాశీనాథ్ ,మోయిన్ ,మొహమ్మద్ అక్రమ్ ,మహమ్మద్ గౌస్, కాశీనాథ్ ,పుణ్యమ్మ, మహమ్మద్ ఈనాయత్, మహమ్మద్ జమీల్ , ప్యార్ల నగేష్ ,మొహమ్మద్ అజీమ్, జగదీష్ గుప్తా, జె. మాధవరెడ్డి, హనుమంత్ రెడ్డి ,మహమ్మద్ అజీమ్ ,మహమ్మద్ ఉస్మాన్, మొహమ్మద్ నయీమ్ ,మహమ్మద్ ఇస్మాయిల్ ,మహమ్మద్ ఖాన్, తదితర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని సభను విజయవంతం చేసినారు,

# మదన్ మోహన్ రావు మంత్రియేనా...?

*- సుదర్శన్ రెడ్డి, ప్రేమ్ సాగర్ రావుల అడ్డు తొలిగినటేనా...!*

*- సీనియర్ నేత షబ్బీర్ అలీకి నిరాశే*



**తెలుగు వెలుగు , డెస్క్**
తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు లైన్ క్లియర్ అయింది. మంత్రి పదవి కోసం ఎదురుచూసిన సుదర్శన్‌రెడ్డి, ప్రేమ్‌సాగర్‌రావులకు కార్పొరేషన్ చైర్మన్ల పదవులు కేటాయించింది రేవంత్‌రెడ్డి సర్కార్. నవంబర్‌లో పూర్తి స్థాయి మంత్రివర్గ విస్తరణ చేయనున్నట్లు సమాచారం. అయితే కేబినెట్ విస్తరణలో భాగంగా కొంతమందిని పక్కన పెట్టి కొత్తవారికి మంత్రి పదవులు ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. సామాజిక వర్గాలు, ఉమ్మడి జిల్లాల ప్రాధాన్యత ఆధారంగా కేబినెట్ కూర్పు చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా, తెలంగాణ ప్రభుత్వ సలహాదారుగా మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని నియమించింది. కేబినెట్ హెూదాతో తెలంగాణ ప్రభుత్వం నియామక ఉత్తర్వులు జారీ చేసింది. 6 గ్యారెంటీల అమలు బాధ్యతని సుదర్శన్‌రెడ్డికి అప్పగించింది కాంగ్రెస్ సర్కార్. అయితే, మంత్రి పదవిని సుదర్శన్‌రెడ్డి ఆశించారు. సివిల్ సప్లాయిస్ కార్పొరేషన్ చైర్మన్‌గా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుని నియమించింది. కేబినెట్ హెూదాతో కార్పొరేషన్ చైర్మన్‌గా ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు కొనసాగనున్నారు. మంత్రిపదవులు ఆశించిన సీనియర్లకు కాంగ్రెస్ హైకమాండ్ బుజ్జగిస్తుంది..ఆదిలాబాద్, నిజామాబాద్ ఉమ్మడి జిల్లాలలో ఎవరికి మంత్రి పదవి రాకపోవడంతో రెడ్డి, వెలమ మరియు మైనార్టీ సామాజికవర్గాల్లో ఎవరికియ్యాలో అనే విషయంలో చర్చ జరుగుతున్నప్పటికే రెడ్డిలకు కేబినెట్‌లో సరిపడా మంత్రి పదవులే వచ్చాయట ఇదిలా ఉంటే నిజామాబాద్ జిల్లా లో మైనారిటీ కోటలో ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఉన్నపటికీ మైనార్టీ కోటలో మాజీ క్రికెటర్ హాజరోద్దీన్ కి మంత్రి వర్గంలో చోటు దక్కింది. సీనియర్ నేత మహమ్మద్ షబ్బీర్ అలీ కి మంత్రి వర్గంలో చోటు కల్పించాలని కామారెడ్డి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోషల్ మీడియా లో ట్రోల్ చేస్తూ చేర్చ జరుగుతున్నప్పటికి ఇక మంత్రి పదవి రాదనే అనుమానాలకు తావు లేకపోలేదు.
కొత్తగా ఇచ్చేవి లేవని, వెలమలకు ఇస్తారని కూడా ప్రచారం జరుగుతుంది. మరి ఈ కుల సమీకరణలు మన సార్లు కన్నకలలను ఏం చేస్తాయో ఏమో..? అనే కొత్త డౌట్లు చక్కర్లు కొడుతున్నాయిప్పుడు.వెలమ సామాజిక వర్గానికి ఇవాలనుకుంటే మొదటి సారి గెలిచిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మధన్ మోహన్ రావు కి మంత్రి పదవి దక్కే ఛాన్స్ బలంగానే తన అనుచర వర్గాల మధ్య చర్చ జరుగుతోంది మదన్ మోహన్ సోనియా గాంధీ కుటుంబానికి అత్యంత సన్నిహితుడు కావడంతో మల్లికార్జున ఖర్గే కూడా మదన్ మోహన్ కే మొగ్గు చూపుతున్నడనే టాక్ గట్టిగానే వినిపిస్తుంది. ఏదేమైనా మదన్ మోహన్ కి అమాత్య పదవీ దక్కే ఛాన్స్ ఎక్కువగానే వినిపిస్తున్నాయి.

### మదన్ మోహన్ రావు కి లైన్ క్లియర్..?

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నుండి మంత్రి వర్గంలో చోటు కల్పించాలనుకుంటే మొదటగా సీనియర్ నేత మాజీ మంత్రి స్వయాన ముఖ్యమంత్రి బంధువు అయినా సుదర్శన్ రెడ్డి వైపే సాకేంతలు ఉన్నపటికీ ఆయనకు ప్రభుత్వ సలహాదారు పదవి అప్పజెప్పి సుదర్శన్ రెడ్డి కి అమాత్య యోగం లేదనే సంకేతాలు ఇఛ్చేశారు. వెలమ సామాజికవర్గం నుండి సివిల్ సప్లాయిస్ కార్పొరేషన్ చైర్మన్‌గా మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుని నియమించింది. కేబినెట్ హెూదాతో కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించి ప్రేమ సాగర్ రావు కి మంత్రి పదవి దక్కే చాన్స్ లేదని చెప్పవచ్చు

# అజారుద్దీన్ అనే నేను..మంత్రిగా ప్రమాణం, శాఖల పై రేవంత్ నిర్ణయం.

**- కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ క్రికెటర్ అజారుద్దీన్ మంత్రిగా.ప్రమాణ స్వీకారం చేసారు.**

**- అనూహ్య పరిణామాల వేళ రేవంత్ కేబినెట్ లో అజారుద్దీన్ మంత్రి అయ్యారు.**



**తెలుగు వెలుగు అక్టోబర్ 31.**
జూబ్లీహిల్స్ ఎన్నికల వేళ వ్యూహాత్మక నిర్ణయంలో భాగంగా అజారుద్దీన్ కు మంత్రి పదవి దక్కింది. రాజ్ భవన్ లో గవర్నర్ మంత్రిగా అజారుద్దీన్ తో ప్రమాణ స్వీకారం చేయించారు. ఇక.. అజారుద్దీన్ కు కేటాయించే శాఖల పైన రేవంత్ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఇదే సమయంలో కొందరి మంత్రుల శాఖల్లోనూ మార్పులు ఖాయంగా కనిపిస్తోంది.అజారుద్దీన్ ఎట్టకేలకు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గత ఎన్నికల్లో జూబ్లీహిల్స్ నుంచి ఓడిపోయిన అజారుద్దీన్ కు..ఇప్పుడు అక్కడ ఉప ఎన్నిక వేళ మంత్రిగా అవకాశం దక్కింది. రాష్ట్ర మంత్రి వర్గంలో ముస్లిం మైనార్టీ వర్గానికి ప్రాతినిధ్యం లేదు. జూబ్లీహిల్స్ లో మైనార్టీ ఓటింగ్ గెలుపు ఓటములను డిసైడ్ చేయటంలో కీలక భూమిక పోషించనుంది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో సీటు ఆశించిన అజారుద్దీన్ కు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా సిఫారసు చేశారు.కోదండ రెడ్డి తో పాటుగా అజారుద్దీన్ పేరును గవర్నర్ కు రాష్ట్ర ప్రభుత్వం సిఫారసు చేసింది. ఇప్పటి వరకు ఆ ప్రతిపాదనలకు ఆమోదం లభించ లేదు. ఏదైనా సాంకేతిక కారణాలతో నిర్ణయం ఆగినా.. ఇతర కోటాలో ఆరు నెలల్లోగా అజారుద్దీన్ ను ఎమ్మెల్సీగా చేయాలని రేవంత్ భావిస్తున్నారు. అందులో భాగంగా ఈ రోజు మంత్రిగా అవకాశం కల్పించారు. ఇక.. అజారుద్దీన్ కు మంత్రి పదవి ఖరారు అయిన తరువాత అనేక రకాల చర్చలు తెర మీదకు వచ్చాయి. జూబ్లీహిల్స్ ఎన్నికల సమయంలో ఒక వర్గం ఓట్ల కోసమే అజారుద్దీన్ ను మంత్రి చేస్తున్నారంటూ బీజేపీ ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది. ఎన్నిక తరువాత మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. దీని పైన రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి అభిప్రాయం కోరారు. ఎలాంటి అభ్యంతరాలు రాకపోవటంతో ముందుగా నిర్ణయించిన విధంగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం జరిగింది.సీఎం రేవంత్.. మంత్రులు ఈ ప్రమాణ స్వీకారానికి హాజరయ్యారు. ఇక.. అజారుద్దీన్ కు మైనార్టీ సంక్షేమంతో పాటుగా మరో కీలక శాఖ అప్పగిస్తారని చెబుతున్నారు. ఈ మధ్యాహ్నం అజారుద్దీన్ శాఖ పైన అధికారికంగా ఉత్తర్వులు ను జారీ చేయనున్నారు. ఇప్పుడు కేబినెట్ లో మరో రెండు బెర్తులు ఖాళీ ఉన్నాయి. డిసెంబర్ లో పూర్తి స్థాయిలో మంత్రివర్గ ప్రక్షాళన దిశగా కసరత్తు జరుగుతున్నట్లు తెలుస్తోంది. కొందరి మంత్రి పదవులకు ఉద్వాసన.. మరి కొందరికి అవకాశం.. శాఖల మార్పు ఖాయంగా కనిపిస్తోంది.

# మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి మీడియా సమావేశం.

**- చీఫ్ జస్టిస్ BR గవాయ్ గారి దాడి ఘటన మీద కేసు ఎందుకు నమోదు చేయడం లేదు ?**
**- ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ గారి మీద జరిగిన దాడి కనిపించడం లేదా..?**
**- విశ్వాసాలు, ధర్మాల పేరుతో దాడులు చేస్తే వారికి చట్టాలు వర్తించవా..?**
**- సిజే గారిపై జరిగిన దాడికి నిరసనగా నవంబర్ 1న హైదరాబాద్ లో లక్షలాది మందితో దళితుల ఆత్మగౌరవ ర్యాలీని నిర్వహిస్తున్నాం.**
**- మైసగళ్ల బుచ్చేంద్ర మాదిగ MRPS జిల్లా అధ్యక్షులు, అధ్యక్షతన జరిగిన ప్రెస్ మీట్ లో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు మాట్లాడుతూ ఈ ర్యాలీకి ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే దళిత ప్రజలు అలాగే న్యాయ వ్యవస్థ మీద గౌరవాన్ని నిలబెట్టడం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడంలికోసం కులాలు, మతాలు, పార్టీలతో సంబంధం లేకుండా ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలి**
**- MRPS వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ.**

**తెలుగు వెలుగుఅక్టోబర్ 31.** దేశ రాజధానిలో, అత్యున్నత న్యాయవ్యవస్థ సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద దాడి జరిగితే ఇంకా కేసులు ఎందుకు నమోదు చేయడం లేదు ? ఎన్నో కేసులను సుమోటో గా స్వీకరిస్తున్న పోలీసు వ్యవస్థకు , న్యాయవ్యవస్థకు చీఫ్ జస్టిస్ గారి మీద జరిగిన దాడి కనిపించడం లేదా..? అనేక విషయాల మీద స్పందించే మానవ హక్కుల కమిషన్ కు మౌనం ఎందుకు..? కోర్టులో దాడి జరిగినా కంటెంట్ ఆఫ్ కోర్టు, కోర్టు ధిక్కరణ కింద శిక్షలు ఎందుకు పడవని అని %వీ౹ాా% వ్యవస్థాపక అధ్యక్షులు గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్నారు. సంగారెడ్డి జిల్లా కేంద్రంలో మీడియా సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు మాట్లాడుతూ " సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ స్థానంలో ఉన్న దళితుడికే రక్షణ లేకపోతే దేశంలో సామాన్య దళితులకు రక్షణ ఎలా ఉంటుందని అన్నారు. ఈ దాడి జరిగి నేటికి 20 రోజుల గడుస్తున్నా ఇప్పటికీ కేసు నమోదు చేయకపోవడం దారుణమని అన్నారు. జస్టిస్ గవాయ్ గారి స్థానంలో ఉన్నత కులాలకు చెందిన జడ్జ్ ఉంటే కేసు నమోదు చేయడంలో ఇలా నిర్లక్ష్యం చేసి ఉండే వారా? తను దళితుడు కాబట్టే స్పందించాల్సిన రాజ్యాంగ వ్యవస్థలు కూడా మౌనంగా ఉన్నాయని ప్రశ్నించారు.హర్యానాలో ఒక లాయర్కు జడ్జికి వాగ్వివాదం జరిగితే జడ్జిని అమర్యాదగా మాట్లాడినందుకే అతనిపై సుమోటో కేసు పెట్టి చర్యలు తీసుకుంటున్నప్పుడు, ఇక్కడ సీజే గారి మీద బూటుతో దాడుచేసిన కూడా కేసులు, అరెస్టులు లేవని గుర్తుచేశారు. దేశ ప్రధాని కాంచి మొదలుకుంటే, ప్రతిపక్ష కాంగ్రెస్ అగ్ర నేతలు, దేశవ్యాప్తంగా దాడి ఘటనను ఖండించారని, ఈ ఘటన అనాగరికమైనది ఐనా అరెస్టులు, చట్టపరమైన కేసులు లేవని, దీనికి కారణం %జజీ% దళితుడు కావడమేనని మండిపడ్డారు. దాడిని ఖండించిన వాళ్లు కండన వరకే పరిమితమై అరెస్టుకు, కేసులు పెట్టాలని డిమాండ్ చేయకపోవడం ఆంతర్యం ఏమిటని..? ఈ ద్వంద్వ విధానాలతో దళితుల అస్తిత్వము ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాకు ఆత్మగౌరవం కంటే ఏది ముఖ్యం కాదని అన్నారు. విశ్వాసాలు, ధర్మాల పేరుతో దాడులకు దిగితే చట్టాలు వర్తించవా అని ప్రశ్నించారు.అందుకే జస్టిస్ బిఆర్ గవాయ్ గారి మీద జరిగిన దాడి దళితులపైన, న్యాయ వ్యవస్థ మీద, రాజ్యాంగ స్ఫూర్తి మీద జరిగిన దాడిగా చూస్తున్నామని అన్నారు. దళితులు ఎంత ఉన్నత స్థానానికి కష్టపడి ఎదిగినా కుల రక్కసి వెంటాడుతుందని అన్నారు. అందుకే గవాయి గారిపై జరిగిన దాడి ఘటనను నిరసిస్తూ జాతీయ స్థాయిలో దళితుల ఆత్మగౌరవ పోరాటం చేపడుతున్నామని అన్నారు. గవాయ్ గారిపైన జరిగిన దాడి వల్ల దేశంలో ఉన్న దళితుల హృదయాలు తీవ్ర ఆవేదనకు గురయ్యాయని అన్నారు.కానీ మూడు వారాలుగా ఎదురు చూస్తున్నా నేటికీ న్యాయం జరగలేదని అన్నారు. కనుకనే ఉద్యమానికి పిలుపునివ్వడం జరిగిందని అన్నారు.తక్షణమే దాడి ఘటన మీద కేసు నమోదు చేయాలి. నిందితుడిని అరెస్టు చేసి జైలులో పెట్టాలి.అలాగే ఈ ఘటన మీద సుప్రీం కోర్టు రిటైర్డు జడ్జీ చేత విచారణ జరిపించి దీని వెనుక ఉన్న శక్తులను గుర్తించాలి.ఇలాంటి ఘటనలు మళ్ళీ జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా సహించేది లేదని అన్నారు. చీఫ్ జస్టిస్ గవాయి గారిపై దాడి విషయంలో న్యాయాన్ని కోరుతూ నవంబర్ 1న లక్షలాది మందితో ఛలో హైదరాబాద్ పేరుతో దళితుల ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహిస్తామని , ఈ ర్యాలీలో ఆత్మగౌరవంతో జీవించాలని కోరుకునే



దళిత ప్రజలు అలాగే న్యాయ వ్యవస్థ మీద గౌరవాన్ని నిలబెట్టడం కోసం, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడడం కోసం కులాలు, మతాలు, పార్టీలతో సంబంధం లేకుండా పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు.నవంబర్ 1న బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి సెక్రటేరియట్ పక్కకు ఉన్న గల పెద్ద అంబేద్కర్ విగ్రహం వరకు దళితుల ఆత్మగౌరవ నిరసన ప్రదర్శన మహా ర్యాలీ జరుగుతుందని, ఈ ర్యాలీకిరాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాల నుంచి ప్రజలు తరలిరావాలని కోరారు.

**ఈ సమావేశంలో :**

రామారాపు శ్రీనివాస్ మాదిగ %వీ౹ాా% రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా ఇంచార్జ్ వీఎస్ రాజు మాదిగ ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు జిల్లా ఇన్చార్జ్ పెద్ద గీత మాదిగ ఎంఎంఎస్ రాష్ట్ర నాయకురాలు అబ్రహం మాదిగ ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు, దేవరంపల్లి అశోక్ మాదిగ ఎం జె ఎఫ్ ఉమ్మడి జిల్లా , నల్లోల్ల ప్రవీణ్ కుమార్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి వెలమల ప్రమోద్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి, రామ్ చందర్ మాదిగ ఎం.ఈ ఎఫ్ జిల్లా అధ్యక్షులు, ముక్క గళ్ళ కవిత మాదిగ ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షులు, పొట్టోల్ల వెంకటేష్ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు సడకుల కృష్ణ మాదిగ ఎమ్మెస్పీ సీనియర్ నాయకులు బూడిద నవాజ్ మాదిగ ఎంఎస్పి సీనియర్ నాయకులు, జయరాజ్ మాదిగ ఎంఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు, బాపనపల్లి రవి మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు, కేసారం నటరాజ్ మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి, బండ రాజు మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి, మచ్చుకురి సాయిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా సహాయ కార్య దర్శి, మోహన్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కొంగేరి కృష్ణ మాదిగ, పుర సంతోష్ మాదిగ అందోల్ మాజీ కౌన్సిలర్, జాన్ మాదిగ విజయ్ ప్రసాద్ మాదిగ, ఎర్రోళ్ల రమేష్ మాదిగ, ఏర్పుల పెంటయ్య మాదిగ, కందుకూరు యేసయ్య, బందెల రవికుమార్ మాదిగ, దర్బార్ రమేష్ మాదిగ
భాస్కర్ మాదిగ, ఇరిగిపల్లి శివ మాదిగ, మల్లెపల్లి శ్రీకాంత్ మాదిగ,
12

## కొండపాక ఆనంద నిలయంలోని అష్టాదశ శక్తి పీఠంలోకార్తీక మాసం పురస్కరించుకొని హైదరాబాదు వాస్తవ్యులు మాచికంటి జోష్నా ఆధ్వర్యంలోలోక కళ్యాణార్థం

**తెలుగు వెలుగుఅక్టోబర్ 31.** సామూహికమని దీప వర్ణ పూజ 300 మహిళా మణులచే అష్టాదశ శక్తిపీఠమైన కొండపాక ఆనంద నిలయంలో అంగరంగ వైభవంగా ఈ పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ పూజ విశేషమేమనగా నూతన గృహప్రవేశం చేసుకున్న సమయంలో ఇంట్లో 9సార్లు మణిదీప వర్ణ పారాయణం చేస్తే వారి ఇల్లు సుఖసంతోషాలతో తులాతు ఉంటుందని అమ్మవారు వారికి నవశక్తి స్వరూపిణిగా కాపాడుతుందని ఇతిహాసం అని పండితులు చెబుతున్నారు ఇలాంటి పూజా కార్యక్రమాలు జరగడం సహజంగా ఉంటాయి అందులో ఈ రోజు మన కొండపాక లోని ఆనంద నిలయం క్షేత్రంలోని అష్టాదశ శక్తి పీఠంలో జరగడం మన ప్రాంతానికి ఎంతో సుదినంగా భావిస్తున్నామని పండితులు చెప్పడం జరిగినది ఇలాంటి పూజ ఈకార్యక్రమం లో సుదూర ప్రాంతాల నుండి 300 మంది మహిళా మణులు ఈ కార్యక్రమానికి విచ్చేసి మణిద్వీప వర్ణ కార్యక్రమంలో పాల్గొని సంతోషాన్ని వెలిబుచ్చారు ఈ కార్యక్రమంలో 18 శక్తి స్వరూపినియులైన అమ్మవార్లకు చీరల సమర్పణ మరియు 18 సుకన్యలకు పసుపు కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళామణులు అందరూమాకెంతో ఆనందంగా ఉందని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళామణులు తెలపడం జరిగినది ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల దేశానికి మన ప్రాంతాలకు మన కుటుంబాలకు ఎంతో మంచి చేకూరుతుందని అక్కడ వచ్చిన వారు చెప్పడం జరిగినది అదేవిధంగా ఈ కార్యక్రమంలో పూజలో 33 పవడాలు 33 చిట్టి గాజులు 33 గవ్వలు 33 నల్లపూసలు 33 ముత్యాలు 33 గురిగింజలు 33 గోమతి చక్రాలు 33 తామర గింజలు 33 పచ్చళ్ళు 33



కెంపులు జాకిడిబట్ట పూజా సామాగ్రి అమ్మవారి పూజలో పెట్టి 9సార్లు అమ్మవారి పారాయణం చేస్తే మనని మన కుటుంబ సభ్యులను మన ప్రాంతాన్ని మన దేశాన్ని సుభిక్షంగా ఉంచుతుందని సంకల్పం ఇలాంటి పూజా కార్యక్రమాలు జరగడం సహజం అని ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళా మణులు చెప్పడం జరిగినది వారికి ఎంతో సంతోషాన్ని ఇచ్చింది ఈ ప్రాంతానికి ఈరోజు రావడం అంటే మేము ఎన్నో జన్మల చేసుకున్న సుకృతమని కొందరు కుదర ప్రాంతాలైన మిర్యాలగూడ నల్గొండ జనగామ హైదరాబాదు మెదక్ కరీంనగర్ సిద్దిపేట ప్రాంతాల నుండి మహిళామణులు విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## చౌటకూర్ మండలం.జేఎన్టీయూ విద్యార్థి ఆత్మహత్య

**తెలుగు వెలుగుఅక్టోబర్ 31.**



ఇంజినీరింగ్ విద్యార్థి ఆత్మహత్య చేసుకున్న ఘటన సంగారెడ్డి జిల్లా చౌటాకూర్ మం. సుల్తాన్ పూర్ జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాల చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాలు.. తృతీయ సంవత్సరం విద్యార్థి మహేందర్ (24) హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తోటి విద్యార్థులు క్యాంపస్ అంబులెన్స్లో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మహేందర్ మృతి చెందాడు. విద్యార్థి ఆత్మహత్యకు కారణాలు తెలియాలి.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ మంత్రివర్యులు జహీరాబాద్ ఇంచార్జ్ ఏ.చంద్రశేఖర్


**తెలుగు వెలుగు అక్టోబర్ 31** జహీరాబాద్ పస్తాపూర్ లోని ఫంక్షన్ హాల్లో జరిగిన కాంగ్రెస్ నాయకులు హుగ్గెల్లి.రాములు సోదరుని కుమార్తె వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించి దీవించారు
ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు కాంగ్రెస్ నాయకులు ఖాజా భాయ్ శాంసన్ జామీల్ ముర్జల్ గౌసోద్దీన్ ,రాజ్ కుమార్ ,మోహన్ ,కృష్ణ తదితరులు పాల్గొన్నారు...సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా .రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం పెద్ద చెల్మెడ కలాన్ గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (%ాూజూ% ) , నాఫెడ్ వారిచే మార్కెఫెడ్ ఆధ్వర్యం లో సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు . ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా



మాట్లాడుతూ .. రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని మార్కెఫెడ్ ఆధ్వర్యం లో సోయాబిన్ రైతు సోదరులకు వ్యవసాయ శాఖ నిర్ణయించిన కనీస మద్దతు ధర 5328 రూపాయల ను కల్పించాలనే ప్రధాన లక్ష్యం తో సోయాబిన్ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు . రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తున్నామన్నారు .అనంతరం , సోయాబిన్ కొనుగోలు కేంద్రం పక్కన ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించారు. అంగన్వాడి కేంద్రం లోని విద్యార్థులతో మాట్లాడారు . సమస్యల ను అడిగి తెలుసుకున్నారు .ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య , మార్కెట్ కమిటీ ఛైర్మన్ సుధాకర్ రెడ్డి , వైస్ చైర్మన్ వినయ్ , సీనియర్ నేతలు రాంరెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు సతీష్ , మాజీ %ఓజ్ష% అసద్ పటేల్ లు పాల్గోన్నారు .

## వధూవరులను ఆశీర్వదించిన జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు

**- ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్.**



**అక్టోబర్ 31 (తెలుగు వెలుగు :** జహీరాబాద్ నియోజకవర్గం లోని మాజీ ఎస్ టీ ఓ (%యూ%),ముదిరాజ్ సంఘం తాలూకా అధ్యక్షులు బి.నారాయణ మనుమరాలు వివాహ వేడుకల్లో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షేట్కర్,తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ తో కలిసి జహీరాబాద్ పట్టంలోని %చీ+ూ%'%ూ% కాలోనీ లోని మాజీ %యూ% ముదిరాజ్ సంఘం అధ్యక్షులు నారాయణ నివాసానికి వెళ్లి పెళ్లి కుమార్తెకు పుష్పగుచ్ఛం అందజేసి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఎంపీ సురేష్ కుమార్ షేట్కర్, తెలంగాణ రాష్ట్ర ఇండస్ట్రియల్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మొహమ్మద్ తన్వీర్ లను భజభజెంత్రిలతో కుటుంబ సభ్యులు,సంఘం నాయకులు ఘనంగా శాలువకప్పి,పూలమాలలు వేసి స్వాగతం పలికారు..! ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా .

## ప్రకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్,


**తెలుగు వెలుగు అక్టోబర్ 31**

జహీరాబాద్ నియోజకవర్గం ఝరాసంగం మండలంలోని బిడేకన్న గ్రామ శివారులో అరణ్య శాశ్వత వ్యవసాయ క్షేత్రంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సందర్శించడం జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై పూలతో ఆహ్వానించారు. ప్రకృతి వ్యవసాయం అవగాహన సదస్సులో అధికారులతో ప్రజలతో చర్చించి చిరుధాన్యాలను పండించడం ప్రకృతి వ్యవసాయంపై ప్రతిఒక్కరికి అవగాహన కల్పించి ప్రజలలో చైతన్యం తీసుకురావాలని కోరారు కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు స్థానికులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



## విద్యార్థులకు కంప్యూటర్ బోధన తప్పనిసరి: జిల్లా.కలెక్టర్

**తెలుగు వెలుగుఅక్టోబర్ 31. కే యాదయ్య**



ఉన్నత పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ బోధన తప్పనిసరని కలెక్టర్ ప్రావీణ్య అన్నారు. శు క్రవారం ము %ష్టఎ%నిపల్లి మండలం, కంకల్ ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల, ఉపాధ్యా యుల ఎస్ఆర్ఎస్ హాజరు నమోదు విధానాన్ని పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థుల హాజరు శాతం పెంచి, శత శాతం విద్యార్థులు ఉత్తీర్ణమయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

## సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా నెల రోజుల పాటు పోలీసు యాక్ట్ అమలు: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.

**తెలుగు వెలుగుఅక్టోబర్ 31. కె.యాదయ్య**



.శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని నెల రోజుల పాటు నవంబరు 1వ తేది నుండి 30 వరకు సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు పోలీసుల ముందస్తు అనుమతి లేనిది ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజాధనానికి నష్టం కల్గించే, ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్టకూడదన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా ఎస్పీ సూచించారు. అనుమతి లేకుండా పై చర్యలక పాల్పడితే సంబంధిత వ్యక్తులపై చట్టరిత్య కఠిన చ తీసుకోవడం జరుగుతుందన్నారు.

## హైదరాబాద్లో సిపి విసి సజ్జనార్ ను కలిసిన ప్రముఖ గాయకులు

**అక్టోబర్ 31 (తెలుగు వెలుగు అనిల్ కుమార్):-**



హైదరాబాద్ సిటీ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన విసి సజ్జనార్ ఐపీఎస్ జహీరాబాద్ మండలం రాయిపల్లి 'డి' గ్రామానికి చెందిన ప్రముఖ గాయకులు అయిదాల సునీల్ హైదరాబాద్ లోని తన కార్యాలయంలో కలిసి శు భాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అయిదాల సునీల్ రచించిన రోడ్డు భద్రత నియమాలు, డ్రగ్స్ , యువత కోసం రచించిన పాటలు సజ్జనార్ వినిపించగా సజ్జనార్ గాయకులందరినీ ప్రత్యేకంగా అభినందించారు. త్వరలో సైబర్ క్రైమ్ బెట్టింగ్ ప్రమాదాలపై మరో పాట ను సిద్ధం చేస్తున్నట్టు తెలిపారు. సజ్జనార్ ను కలిసిన వారిలో అయిదాల సునీల్ తో పాటు జహీరాబాద్ కు చెందిన జానీ సిమోన్ లు తదితరులు పాల్గొన్నారు.

## రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం..

**గంభీరావుపేట అక్టోబర్ 31 తెలుగు వెలుగు**



రాజన్న సిరిసిల్ల గంభీరావుపేట మండల కేంద్రం లో శుక్రవారం రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఎస్పీ ఆదేశాలతో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం నిర్వహించారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమంలో భాగంగా గంభీరావుపేట పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన 2కే రన్‌ను సీఐ శ్రీనివాస్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో ఇందులో చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్థానిక కేజీ టు పీజీ విద్యాలయం నుండి ప్రారంభమైన రన్ గాంధీ చౌక్ అమరవీరుల స్థూపం వద్ద వరకు సాగింది.ఈ సందర్భంగా సీఐ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సర్దార్ వల్లభాయ్ పటేల్ జాతీయ సమగ్రతకు నిలువెత్తు రూపమన్నారు. స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన కీలక పాత్ర పోషించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ శ్రీనివాస్ గౌడ్ తో పాటు గంభీరావుపేట పోలీస్ సిబ్బంది, స్థానికులు ప్రజలు యువకులు పాల్గొన్నారు,

### పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి దామోదర్ రాజనర్సింహా .

- పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలని CCI అధికారులను కోరారు .

**తెలుగు వెలుగు అక్టోబర్ 31.**

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మేలసంగం లోని కాటన్ మిల్ లో %ఎశీశీఅ% కార్పొరేషన్ అఫ్ ఇండియా అద్వర్యం లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తో కలసి ప్రారంభించారు .ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహా మాట్లాడుతూ .. పత్తి రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని ఆధ్వర్యం లో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామన్నారు . రైతులకు కనీస మద్దతు ధర ను కల్పించాలని అధికారులను మంత్రి కోరారు. దళారులను నమ్మవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. ఈ కొనుగోలు కేంద్రం ద్వారా సదాశివ పేట , రాయికోడ్ , నారాయణ ఖేడ్ , జోగిపేట , వాట్పల్లి మండలాల పత్తి రైతులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. పత్తి రైతులు కనీస మద్దతు ధర కోసం 'కపాస్ కిసాన్ 'మొబైల్ యాప్ ను డౌన్ లోన్ చేసుకోవాలని అధికారులు కోరారు . గత వర్షాకాలం (2024-25) లో 3 లక్షల 80 వేల క్వింటాల్ల పత్తిని కోనుగోలు చేసి రైతులకు 280 కోట్ల రూపాయలను చెల్లించామని అధికారులు మంత్రి దామోదర్ రాజనర్సింహా గారికి వివరించారు . పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలని మంత్రి అధికారులను ఆదేశించారు . ఈ సందర్భంగా రైతులకు జొన్న విత్తనాలను ఉచితంగా పంపిణి చేశారు .ఈ కార్యక్రమం లో సీనియర్ కమర్షియల్ ఆఫీసర్ వరుణ్ , జిల్లా వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు



.14దేశ నిర్మాణంలో పటేల్ విశేష కృషి: ఎస్పీ. సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగుఅక్టోబర్ 31. కే యాదయ్య జిల్లా స్టాఫ్ రిపోర్టర్భారతదేశ తొలి ఉప ప్రధాని, హోంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని నేషన %ష్టఎ%ల్ యూనిటీ డే నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పంకజ్ పరితోష్ తెలిపారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించిన 'రన్ ఫర్ యూనిటీ' కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ల ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఏకతా దివస్ నిర్వహించడం జరిగిందని ఎస్పీ పేర్కొన్నారు.

## లిహద్నూర్ ప్రభుత్వ పశు వైద్యశాలలో వైద్యుని కొరత

- వైద్యుడు లేకపోవడంతో మూగజీవులు
- విగత జీవులవుతున్నాయి.

**తెలుగు వెలుగుఅక్టోబర్ 31.**



న్యాల్కల్ మండల పరిధిలోని హద్నూర్ గ్రామంలో లో గల ప్రభుత్వ పశు వైద్యశాలలో వైద్యుడు లేకపోవడంతో మూగజీవులు అనారోగ్యంతో అధిక సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నాయి. కొన్ని దశాబ్దాల నుండి హద్నూర్ పశు వైద్యశాల పరిధిలోకి వచ్చే ఆరు గ్రామాలు హద్నూర్, రామ్ తీర్థ, గుంజాటి మల్కన్ పాడు, న్యాంతబద్, రుక్మాపూర్, గ్రామాల పశువులకు మంచి వైద్యాన్ని అందిస్తున్న ఈ యొక్క వైద్యశాల లో కొన్ని నెలలుగా డాక్టర్ లేకపోవడంతో, ఇంచార్జి డాక్టర్ గా వేరొక డాక్టర్ని నియమించినప్పటికీ ఆ డాక్టర్ కూడా అందుబాటులో ఉండకపోవడంతో పశువులు, మూగజీవులు అనారోగ్యంతో విగత జీవులుగా మారుతున్న సంఘటనలు కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితులు ఉన్నప్పటికీ ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమైన విషయమని, ఎల్లప్పుడూ ఆస్పత్రి మూసి ఉండడంతో కనీస వైద్యం కూడా అందడం లేదని, ప్రజా పాలనలో పశువుల పరిస్థితి దౌర్భాగ్య పరిస్థితి ఉన్నదని పరిధి ప్రజలు వాపోతున్నారు. ఇకనైనా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకొని ఒక పశువైద్యున్ని నియమించగలరని ప్రజలు తెలిపారు.

## భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ డాఎంఏ.చంద్రశేఖర్

**తెలుగు వెలుగుఅక్టోబర్ 31.**



జహీరాబాద్ పట్టణంలోని భారత మాజీ ప్రధాని,సంక్షోభాలను సవాళు ్లగా స్వీకరించిన ఉక్కు మహిళ ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆ మహానియురాలి విగ్రహానికి స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి పులా మాల వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు మొగుడంపల్లి మండల అధ్యక్షులు మాక్సూద్ అహ్మద్ కోహిర్ పట్టణ అధ్యక్షులు శంషీర్ , మాజీ ఎంపీపీ శౌకత్ అలీ ,మాజీ వైస్ ఎంపీపీ శాకిర్ అలీ కాంగ్రెస్ నాయకులు జేజే.జవీద్ ఖాజా భాయ్ నాయీమ్ ,మొయిజ్ గౌసోద్దీన్ ,ముర్జల్ ,మాజీద్ ,జైరాజ్ మోహన్ ,సత్తార్ , పరమేష్ అజయ్ ,రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## మాజీ జడ్పీటీసీ రాందాస్ను పరామర్శించిన జహీరాబాద్ కాంగ్రెస్ ఇంచార్జ్ డా"ఏ.చంద్రశేఖర్.

**కోహిర్/అక్టోబర్ 31 తెలుగు వెలుగు సునీల్):-**



జహీరాబాద్ నియోజకవర్గం లోని కోహిర్ మండల్ దిగ్వాల్ గ్రామానికి చెందిన తాజా మాజీ జడ్పీటీసీ రాందాస్ అనారోగ్య సమస్యతో ఆసుపత్రిలో చేరి చికిత్స పొందిన విషయం తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు డాఎచంద్రశేఖర్ వారి నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న రాందాస్ ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిపై చర్చించి పూర్తిగా విశ్రాంతి తీసుకొని త్వరగా కోలుకుని తిరిగి ప్రజా జీవితంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు,కాంగ్రెస్ నాయకులు ఖాజా భాయ్, కవేల్లి కృష్ణ గారు,ఇక్బాల్, మొయిజ్,జైరాజ్,ముర్జల్ ,పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## : మంత్రివర్గ విస్తరణకు అనుమతి ఇవ్వొద్దని విజ్ఞప్తి చేస్తూ తెలంగాణ భాజపా నేతలు చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ (సీఈవో)ను ఆశ్రయించడాన్ని కాంగ్రెస్ నేతలు ఖండించారు


**సంగారెడ్డి జిల్లా/తెలుగు వెలుగుఅక్టోబర్ 31.**




రిపోర్టర్.. ఇందులో అజారుద్దీన్‌కు కేబినెట్‌లో స్థానం కల్పించవద్దనే కుట్ర కనిపిస్తోందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆరోపించారు. అజారుద్దీన్ హైదరాబాద్ బిడ్డ అని, మన కీర్తిపతాకలను రెపరెపలాడించిన వ్యక్తి అని పేర్కొన్నారు."అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవద్దని లేఖలు రాస్తున్నారు. దేశానికి పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చిన క్రీడాకారుడాయన. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారు. ఆయన్ను కేబినెట్‌లోకి తీసుకుంటే ఎవరైనా స్వాగతించాలి. కానీ.. మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖ రాయడం దురదృష్టకరం. భారత రాష్ట్ర సమితిని గెలిపించడంలో భాగంగానే భాజపా నేతలు లేఖ రాశారు. పార్లమెంటు ఎన్నికల్లో భాజపాకు భారాస సహకరించింది. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాజపా ఎలాగూ గెలవదు కాబట్టి బలహీన వ్యక్తిని నిలబెట్టింది. అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోకుండా గవర్నర్‌పైనా ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది" అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో అన్నారు.

## 'మొంథా' తుపాను కారణంగా సిద్దిపేట జిల్లా జలమయమైంది

**తెలుగు వెలుగుఅక్టోబర్ 31. కే యాదయ్య**





రిపోర్టర్.. ఈ క్రమంలోనే అక్కన్నపేట మోత్కులపల్లి వాగులో వరద ఉద్ధృతికి భార్యాభర్తలు గల్లంతయినట్లు సమాచారం. ప్రణయ్, కల్పన దంపతులు భీమదేవరపల్లి మండలం నుంచి అక్కన్నపేటకు బయల్దేరారు. మల్లారం దగ్గర రోడ్డు దెబ్బతిన్నట్లు గుర్తించి.. వేరే దారిలో వెళ్లారు. మార్గమధ్యంలో మోత్కులపల్లి వద్ద వాగులో కొట్టుకుపోయారు. ఉదయం అక్కడే ఓ ద్విచక్ర వాహనాన్ని గుర్తించిన స్థానికులు.. దాని నంబర్ ద్వారా వివరాలు ఆరా తీశారు. గల్లంతయిన వారికోసం స్థానికుల సాయంతో పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు.

ఈ ఘటనపై కేంద్ర మంత్రి బండి సంజయ్ ఆరా తీశారు. సిద్దిపేట కలెక్టర్‌కు ఫోన్ చేసి మాట్లాడారు. దంపతుల ఆచూకీ ఇంకా లభించలేదని కలెక్టర్ తెలిపారు. దీంతో ఎస్డీఆర్ఎఫ్ బృందాలను పంపి గాలింపు చేపట్టాలని కేంద్ర మంత్రి సూచించారు. అన్ని విధాలా సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. సహాయక చర్యల్లో భాజపా శ్రేణులు కూడా పాల్గొనాలని పిలుపునిచ్చారు.

## పూర్వ విద్యార్థి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మానం

**తెలుగు వెలుగు కరీంనగర్ అక్టోబర్ 31**



రాఘవాపూర్ జడ్పీ హై స్కూల్ రాఘవాపూర్ పూర్వ విద్యార్థి ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాలలో పీటీ టీచర్‌గా సేవలందించిన గందె మాధవి ని పూర్వ విద్యార్థి, తెలంగాణ ఉద్యమకారుడు జే. సుధాకర్ ప్రత్యేకంగా కలుసుకొని సన్మానించారు. ఆమె మార్గదర్శకత్వంలో జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలలో విద్యార్థులు ప్రతిభ కనబరిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.క్రీడారంగంలో గందె మాధవి చేసిన సేవలకు కృతజ్ఞతగా విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మంథేన వెంకటేష్, రాజనర్సు, మహిళా ప్రతినిధులు భాగ్య, వాణి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456